# విజయవాడలో డాక్టర్ కుటుంబం ఆత్మహత్య..

అమరావతి, ఏప్రిల్ 30:విజయవాడలో ఫ్యామిలీ సూసైడ్ కలకలం సృష్టించింది. కుటుంబ సభ్యులు ఐదుగురు ఆత్మహత్య చేసుకున్నారు. మృతుల్లో భార్యా, భర్త, ఇద్దరు పిల్లలు, ఒక వృద్ధురాలు ఉన్నారు. విజయవాడ గురునానక్ నగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. డాక్టర్‌తోపాటు మిగతా వారు ఆయన కుటుంబ సభ్యులు.సంఘటనా విషయం తెలిసిన పోలీసులు వెళ్లి పరిశీలిస్తున్నారు. ఈ ఘటన ఆత్మహత్యా? లేక హత్యా? అనే కోణంలో కూడా విచారణ చేపడుతున్నారు. పోలీస్ కమిషనర్ రామకృష్ణ సంఘటనా ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్స్ తనిఖీలు నిర్వహించాయి.


# నేటి నిజం


తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com


**చురక**

అనగదొక్కి శ్రమజీవుల
అధికారం చేస్తుంటరు
ప్రేమతోని కార్పోరేట్ల
పైకితెస్తూ మోస్తుంటరు.

అంత తమకు సమానం
అంటూ వల్లెవేస్తుంటరు
సమపంపిణి సంపదంటె
శివాలెత్తి లేస్తుంటరు



-వేల్పుల నారాయణ


హైదరాబాద్ బుధవారం 1-5-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:207 పేజీలు:6 వెల: రూ.1/-


# తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదల

**-టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదు**
**-బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత**
**- బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత**
**-3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత**
**-98.65 శాతం ఉత్తీర్ణతతో నిర్మల్ జిల్లా మొదటి స్థానం**
**-65.10 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో వికారాబాద్ జిల్లా**
**-గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది**

హైదరాబాద్ ఏప్రిల్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):: తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉ



త్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూల్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూల్స్‌లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది.

గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది.

మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు.ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. వీటికి 5,08, 385 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. 99.09 శాతం ఉత్తీర్ణతతో నిర్మల్ జిల్లా మొదటి స్థానం, 98.65 శాతం ఉత్తీర్ణతతో సిద్దిపేట రెండో స్థానం. 98.27 శాతం ఉత్తీర్ణతతో సిరిసిల్ల జిల్లా మూడో స్థానంలో ఉంది. వికారాబాద్ జిల్లా 65.10 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో ఉంది.

# భోజనం బాగోలేదని భార్యను కొట్టిం చంపిన భర్త

హైదరాబాద్ ఏప్రిల్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మేడ్చల్ జిల్లా బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం దారుణం చోటుచేసుకుంది. భోజనం బాగోలేదని భార్యను భర్త కొట్టిం చంపాడు. నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలోని ప్రగతి బిల్డింగ్ వద్ద మధ్య ప్రదేశ్ కు చెందిన భార్య భర్తలు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వంట బాగోలేదని భార్య రవినాదూబే(26)ని భర్త ఇటుకతో కొట్టాడు. తలకు బలమైన గాయాలు కావడంతో భార్య ఘటనా స్థలంలోనే చనిపోయింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# క్షేత్రస్థాయిలో సర్కార్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ**
**-అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన మెజార్టీ తగ్గకుండా చూసుకోవాలి**
**-మంత్రులు, పార్లమెంట్ ఇంఛార్జులతో సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ ఏప్రిల్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన మెజార్టీ తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత మంత్రులు, పార్లమెంట్ ఇంఛార్జులపై ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థుల నామినేషన్ స్క్రూటిని, భవిష్యత్ కార్యాచరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఏఐసిసి ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసిసి సెక్రెటరీ విష్ణునాథ్, తదితరులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సర్కార్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేసే అంశంపై ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సిఎం సూచించారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తాయని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు.



# ఏపీకి మట్టి, తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారు.. మోదీపై రేవంత్ ఫైర్

**-హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారు**
**-ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు చేస్తోంది**
**-రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగుతోంది**




వరంగల్, ఏప్రిల్ 30:ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక కర్నాటకకు చెంబు, ఆంధ్రప్రదేశ్‌కు మట్టి, చెంబు నీళ్లు, తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని సీఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణకు ఈ గుడ్డు ఇచ్చినందుకు బీజేపీకి ఓటు వేయాలా? అని ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం భూపాలపల్లిలో జరిగిన జనజాతర సభలో మాట్లాడుతూ? అమిత్ షాను కేసీఆర్ ఆవహించినట్లున్నారని ఎద్దేవా చేశారు.

వరంగల్‌కు ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టు రాకుండా ప్రధాని మోదీ అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోందని అన్నారు. రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగుతోందన్నారు. రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని ఫైర్ అయ్యారు.

సాధారణంగా సీతారాముల కల్యాణం చేసిన తర్వాత అక్షితలు ఇస్తారని, కానీ కల్యాణం జరగకముందే బీజేపీ నేతలు ఇక్కడ అక్షితలు పంచారని రేవంత్ మండిపడ్డారు. రాముడిని బీజేపీ అవమానించిందన్నారు. తామంతా రాముని భక్తులమేనని స్పష్టం చేశారు. తమకంటే గొప్ప హిందువులు ఉన్నారా? అని ప్రశ్నించారు. హిందువులను తాము ఓటు బ్యాంకులాగా ఉపయోగించుకునేది లేదన్నారు

# నేను బతికి ఉండగా ఆ పని చేయనివ్వను.. మెదక్ జిల్లాలో ప్రధాని మోదీ



మెదక్, ఏప్రిల్ 30:రాజ్యాంగం ఓ పవిత్ర గ్రంధమనీ, కాంగ్రెస్ దాన్ని కించపరుస్తుందని ప్రధాని మోదీ అన్నారు. మెదక్ జిల్లా అల్లాదుర్గంలో ఈరోజు (మంగళవారం) సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. రాజ్యాంగంపై, పార్లమెంట్‌పై తనకు ఎంతో గౌరవం ఉందని అన్నారు. అలాగే.. నూతనంగా నిర్మించిన పార్లమెంట్‌లో రాజ్యాంగాన్ని ఉంచాననీ, ప్రవిత గ్రంథాలైన భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాగా రాజ్యాంగాన్ని గౌరవిస్తాం అన్నారు.

రాజ వంశీయులు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారనీ, కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని విస్మరించిందనీ మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో మొదట సవరణలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి, నెహ్రూ కుటుంబానికి దక్కుతుందని ప్రధాని అన్నారు. రాజవంశీలు ఈ దేశాన్ని పరిపాలించడం తమ జన్మహక్కుగా భావిస్తున్నారనీ, ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్నారని మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ దేశాన్ని దోచుకుంటానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుందనీ, ఆ పార్టీ దేశ ప్రజలపై వారసత్వ పన్ను విధించాలని చూస్తుందని ప్రధాని మోదీ విమర్శించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసును బీఆర్ఎస్ ప్రభుత్వం కనుమరుగు చేసిందని, బీఆర్ఎస్ పార్టీ కాళేశ్వరం అవినీతి కేసును కాంగ్రెస్ పార్టీ అణిచివేసిందనీ, ఇరు పార్టీలు పరస్పరం సహరించుకుంటున్నాయని విమర్శలు గుప్పించారు.

మోదీ జీవించినంత కాలం రాజ్యాంగాన్ని కదిలిచే శక్తి ఎవరికి లేదనీ, తాను బతికి ఉన్న కాలం దళిత, ఆదివాసులు, బీసీల హక్కుల రక్షణ కోసం పాటు పడుతానని అన్నారు. తాను మూడో సారి ప్రధాని అయినా తరువాత.. ఘనంగా రాజ్యాంగ 75 వారికోత్సవం ఘనంగా నిర్వహిస్తాననీ, ఆ మహా వేడుకలో ప్రజల అందర్ని భాగస్వామ్యం చేస్తామని అన్నారు. అలాగే.. కాంగ్రెస్ రాజ్యాంగాన్ని ఎలా తూటు పోడిచిందో బహిరంగపరుస్తామని అన్నారు.

తెలంగాణకు నాలుగు వందేభారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లతో పాటు 40 రైల్వే స్టేషన్లను కూడా ఏర్పాటు చేసిన ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందని మోదీ అన్నారు. పలు హైవేలను అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ పెద్దపీట వేసిందనీ, సిద్దిపేట, సిరిసిల్లా, కొత్తపేట రైల్వే స్టేషన్ మంజూర్ చేస్తే.. కాంగ్రెస్– బీఆర్ఎస్ పార్టీ అడ్డంగులు స్రుష్టించాయన్నారు. ఆ పార్టీలు ఓట్ల కోసం విక్రుత చేష్టలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రగతి బాటలో నడిపించే సత్తా బీజేపీకే ఉందన్నారు. ఈ సారి ఇండియా కూటమికి ప్రతిపక్ష హోదా కూడా దక్కే పరిస్థితి లేదనీ, బీజేపీ అభ్యర్థులకు వేసే ఓటు డైరెక్ట్ గా తనకు వేసినట్టు అవుతుందని అన్నారు.

బీఆర్ఎస్ వేర్వేరు కాదు.. ఒకే గూటి పక్షులు: ప్రధాని మోదీ

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలపై వారసత్వ పన్ను విదిస్తుందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ వేర్వేరు కాదని.. రెండూ ఒకే గూటి పక్షులని, పరస్పరం సహకరించుకుంటున్నాయని అన్నారు. అమిత్ ఫేక్ వీడియోపై కూడా సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మెదక్ జిల్లా అల్లాదుర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ ను కాంగ్రెస్ పార్టీ అవినీతి ఊబిలోకి నెట్టివేసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి ఏ స్థాయిలో జరిగిందో, ఈ పదేళ్లలో దేశం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలందరూ చూశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట పంచ సూత్రాలతో పాలన చేస్తుందని ఎద్దేవా చేశారు. అవినీతి, అబద్ధాలు, మాఫియా, కుటుంబపాలన, ఓటు బ్యాంకు రాజకీయాలు కాంగ్రెస్ చేస్తుందని ఆరోపించారు. దేశంలో మళ్లీ పాతరోజులు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలపై వారసత్వ పన్ను విధిస్తుందని అన్నారు.

'కాంగ్రెస్ తెలంగాణలో డబుల్ ఆర్ ట్యాక్స్ తెచ్చింది. వ్యాపారులు, కాంట్రాక్టర్లు దొంగదారిలో డబుల్ ట్యాక్స్ కడుతున్నారు. డబుల్ ఆర్ అంటే ఎవరో మీకు అర్థమై ఉంటుంది. డబుల్ ఆర్ ట్యాక్స్ తో బ్లాక్ మనీ ఢిల్లీకి చేరుతోంది. డబుల్ ఆర్ ట్యాక్స్ ను అడ్డుకోకపోతే సర్వనాశనం తప్పదు. గతంలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని నాశనం చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ అదే పని చేస్తోంది. లిక్కర్ స్కామ్ లో బీఆర్ఎస్ నేతలతో పాటు.. ఢిల్లీలో కాంగ్రెస్ మిత్రపక్ష నేతలున్నారు.

వంద రోజుల్లో రుణమాఫీ అని కాంగ్రెస్ మోసం చేసింది. క్వింటాల్ కు రూ.500 బోనస్ అని బోగస్ మాటలు చెప్పారు.

బీజేపీ వల్లే మహిళలకు రక్షణ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రజల సంపదకు రక్షణ. అయోధ్యలో రామమందిర నిర్మాణం.. 500 ఏళ్లుగా భారతీయుల స్వప్నం. మీ ఓటు వల్లే రామామందిర నిర్మాణ సాధ్యమైంది.

హైదరాబాద్ లో పండుగు జరుపుకోవాలంటే ఎన్నో ఆంక్షలున్నాయి. ఓ వర్గం ఓట్ల కోసమే హైదరాబాద్ లో.. ఆంక్షలు విధించారు' అంటూ మోదీ విమర్శలు చేశారు.

# మెదక్ లో కాంగ్రెస్ కు అనుకూలంగా ఉంది.. దీపాదాస్ మున్షి

మెదక్, ఏప్రిల్ 30:-దాస్ మున్షి అన్నారు. మంగళవారం చిట్కుల్ లోని ఎంపీ అభ్యర్థి క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ సెక్రెటరీ,మెదక్ పార్లమెంటు ఇంచార్జ్ విశ్వనాద్ తో కలిసి దీపాదాస్ మున్షి ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనికి ఎంపీ అభ్యర్థి నీలం మధు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సంగారెడ్డి డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా దీపదాస్ మున్షి ఎన్నికల వేళ స్టాటజీ ఎలా ఉండాలన్న దానిపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలకు కొద్దిరోజులే గడువు ఉందని, ఈ పది రోజులు శ్రమించాలని సూచించారు. అలాగే కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో పటాన్ చెరు ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ ఇన్చార్జి తూముకుంట నర్సిరెడ్డి, దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, సిద్దిపేట ఇంచార్జి ఇన్చార్జి పూజల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ నుంచి రోడ్ షో..

భూములు లాక్కొని, పేదలకు అన్యాయం చేసిన టిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి దుర్మార్గుడికి ఎన్నికలలో బుద్ధి చెప్పాలని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్ నుండి తొగరపల్లి శివాజీ సెంటర్ వరకు తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్, డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డితో కలిసి ఎంపి అభ్యర్థి నీలం మధు రోడ్ షో నిర్వహించారు. అనంతరం కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రసంగిస్తున్న చోటుకి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ప్రచార వాహనం చేరుకుంది. దీంతో నీలం మధు ఆయా ప్రచార వాహనాన్ని చూపిస్తూ.. కలెక్టర్ గా ఉన్న సమయంలో వెంకట్రాంరెడ్డి రైతులకు చేసిన అన్యాయాలను వివరించారు. ఇలాంటి దుర్మార్గుడికి బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఇచ్చిందని, ఇలాంటి వ్యక్తికి ఓటు ఎలా వేస్తారో? ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇకపోతే గత పాలకులు యువతకు ఉద్యోగాల పేరిట మోసం చేశారని దుయ్యబట్టారు. పార్లమెంట్ ఎన్నికలలో యువత ఒక్కసారి ఆలోచించి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ఎన్ఎస్ యుఐ శివారెడ్డి, ఎంపీపీ మనోజ్ రెడ్డి, మండల అధ్యక్షులు ప్రభు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్, లక్ష్మారెడ్డి, సుమ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి కందం– నేటికీ అందం

**గుజరాతీయుల వృద్ధికి**
**గుజరాతీ భాషకొరకు గుణసంయుతులౌ**
**ప్రజలందరు జరుపవలయు**
**గుజరాతీయుత్సవమును కూరిమి మీరన్**
(మే 1 గుజరాత్ రాష్ట్రావతరణ)



-రాధశ్రీ
సెల్:9494481210

# రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బీజేపీ-మంత్రి పొన్నం



మెదక్, ఏప్రిల్ 30: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని రాష్ట్ర రవాణా అండ్ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మద్దతుగా భారీ ర్యాలీ అనంతరం కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రెండు పర్యాయాలు కేంద్రంలో పాలన సాగించిన బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో కులం పేరుతో ప్రజలను విభజించి రాజ్యాంగానికి తూట్లు పొడిచే దుశ్చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేసే అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సిన బిజెపి సర్కార్ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని మండిపడ్డారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలో తీసుకురావాలని పిలుపునిచ్చారు. మచ్చలేని స్వార్థపరుడైన వెలిశాల రాజేందర్రావును పార్లమెంటుకు పంపాలని కోరారు. హుస్నాబాద్ నుండి జనగాం వరకు ఫోర్ లైన్ల రోడ్డు నిర్మాణానికి తనను పార్లమెంటుకు పంపిస్తే తప్పకుండా ఇక్కడి ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తానని పార్లమెంట్ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు తెలిపారు. గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తిచేసి రైతాంగానికి నీళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుందని అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతులు తీసుకొని పనులు సైతం ప్రారంభించబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అభివృద్ధికి నిధులు లేక గల్లాపెట్ట ఖాళీ చేసిన ఘనుడు కేసీఆర్ అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజా పాలన దిశగా రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు చిల్లర మల్లారం మాటలు మానుకోవాలని హెచ్చరించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కాంగ్రెస్ పార్టీ త్యాగాలను పార్టీలు మర్చిపోయిన ప్రజలు మర్చిపోలేరని గుర్తు చేశారు. భారతదేశ రాజ్యాంగానికి కాంగ్రెస్ పార్టీ మాత్రమే రక్షణ కవచంగా ప్రజలకు అండగా నిలుస్తుందని మంత్రి తెలిపారు .కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ అక్కన్నపేట మండలానికి ఎన్ని నిధులతో అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. మతాల పేరుతో ,కులాల పేరుతో, దేవుళ్ళ పేరుతో రాజకీయాలు చేసే బిజెపి పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఘోరంగా ఓడించాలని రాష్ట్ర రవాణా అండ్ బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, సింగిల్ విండో అధ్యక్షులు శివయ్య, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, ధరావత్ తిరుపతి నాయక్, ఎండి అక్బర్ పాషా, పొడిశెట్టి వెంకటయ్య, గంగారపు అనిల్ కుమార్ పాంద్రాల దాము, బండి కుమార్, బుర్ర ప్రభాకర్, బద్దం రాజిరెడ్డి, చింతల మల్లారెడ్డి, చింతల బాలరాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రమ'జీవి ఉంటేనే పరి'శ్రమ'...!

## (01 మే 'అంతర్జాతీయ కార్మిక దినోత్సవం' సందర్భంగా)

ప్రాచీన కాలంలో కార్మిక కర్షక లోకం వసంతోత్సవంగా నిర్వహించుకునే 'మే డే'ను 01 మే రోజున 'అంతర్జాతీయ కార్మిక దినం'గా లేదా 'కార్మిక దినం'గా పాటించిన ఆనవాయితీగా వస్తున్నది. 01 మే 1886న చికాగోలో 3 లక్షల కార్మికులతో జరిగిన శ్రామికలోకపు ప్రతిఘటన ఉద్యమం హింసాత్మకంగా మారడం, అనేక రోజులు కొనసాగడం జరిగింది. 04 మే 1886 రోజున 'హేమార్కెట్ అఫైర్స్' దుర్ఘటన (పోలీస్ కాల్పుల్లో 11 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోతారు) స్మారకార్థం 'మే డే' నిర్వహించుట జరుగుతున్నది. 1889లో పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ మార్క్సిస్ట్ సోషలిస్ట్ కాంగ్రేస్ తీర్మానం ప్రకారం కార్మిక దినం నిర్వహించుటకు నిర్ణయించారు. కార్మిక ఉద్యమ ఫలితంగా రోజుకు 12 - 16 గంటల పనికి బదులుగా 8 గంటలు మాత్రమే ఉండాలనే నియమం అమలులోకి వచ్చింది. అమెరికా, జర్మనీ, ఫ్రాన్సు, ఇంగ్లాండ్ దేశాల్లో ప్రారంభమైన మే డే ఉత్సవాలు నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు అనుసరించుట జరిగింది. ప్రతి ఏటా రష్యాలోని మాస్కో రెడ్ స్క్వేర్ కూడలిలో మే డే ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతాయి.

**తొలి ఎర్ర జెండా ఎగిరేసిన మే డే:**

భారతదేశంలోని మద్రాస్‌లో 'సింగరవేలార్' నాయకత్వంలో 'హిందుస్థాన్ లేబర్ కిసాన్ పార్టీ' ఆధ్వర్యంలో 01 మే 1923న తొలి సారి ఎర్ర జెండా ఎగరేసి 'మే డే' నిర్వహించారు. ఇండియాలో 01 మే రోజున ప్రభుత్వ సెలవు దినంగా మే డే నిర్వహించుట జరుగుతున్నది. మన దేశంలో మే డే రోజున కార్మిక శ్రామిక వర్గాల సభలు, సమావేశాలు, ఎర్ర జెండాలు చేతబూని కార్మికపు హక్కుల కోసం ర్యాలీలు నిర్వహిస్తూ, అమూల్య సేవలు అందించిన కార్మికులను సన్మానించడం, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన కార్మికులకు నివాళులు అర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. మన దేశంలో 'మే డే' ఉత్సవాలను హిందీలో 'కామ్గర్ దిన్' లేదా 'శ్రామిక్ దివస్', మరాటీలో 'కామ్గర్ దివస్', తమిళంలో 'ఉజైపలార్ దినం'గా నిర్వహిస్తారు. 01 మే 1960 రోజున బొంబాయ్ రాష్ట్రం భాషా ప్రాతిపదికగా విభజింపబడి మహారాష్ట్ర, గుజరాత్‌లు ఏర్పడ్డాయి. దీనికి గుర్తుగా 01 మే రోజున 'మహారాష్ట్ర డే', 'గుజరాత్ డే'లను ఘనంగా నిర్వహిస్తారు.

**ప్రపంచ కార్మిక వేదిక మే డే:**

ప్రపంచదేశాలన్నీ మే డే ఉత్సవాలను వేరు వేరు రోజుల్లో ఘనంగా తమదైన రీతిలో నిర్వహిస్తుంటాయి. వివిధ దేశాలు 'మే డే' ఉత్సవాలను విలక్షణంగా, వైవిధ్య భరితంగా నిర్వహిస్తారు. కొన్ని ప్రాంతాల్లో మే డే రోజు ఉదయం కురిసే మంచుతో ముఖం కడుక్కవడం జరుగుతుంది. బ్రిటన్‌లో వసంత రుతు ఆగమన ఉత్సవంగా మే డే జరుపుకుంటారు. మే డే రోజు ఉదయం వేళలో పిల్లలను పాదరక్షలు లేకుండా నడిపించడం అనే సాంప్రదాయం కూడా ఉన్నది. చెట్ల కొమ్మలకు పలు వర్ణాల రిబ్బన్స్, పుష్పాలను అలంకరిస్తారు. కొన్ని దేశాల్లో టర్నిప్ మె?క్కలను నాటడం, చేపలు పట్టడం, తేనెటీగల పెంపకం దారులు తేనెటీగలను కదిలిస్తారు.

**దేశ ప్రగతి రథ చక్రాలు:**

శ్రామిక లోకం కండలు పిండి చేస్తేనే, మనందరికీ ఆధునిక జీవితం సులభతరం అవుతున్నదని మరువరాదు. గత రెండు ఏండ్లుగా ప్రపంచవ్యాప్తంగా కమ్మిన కరోనా చీకట్లలో అన్ని వర్గాల ప్రజలు నలుగుతూనే ఉన్నారు. లాక్‌డౌన్, కర్ఫ్యూ, పలు ఆంక్షల నడుమ బడుగులు, శ్రామికవర్గాలు, కార్మిక సమాజపు పూట గడవడం గగనం అయ్యింది. మహానగరాల్లోని వలసదారులు తమ పాదాలను మండు వేసవి నిప్పుల మీద మోపుతూ తమ ఊళ్ళకు కన్నీళ్లను దిగమింగుతూ పయనం కావడం, నరకయాతన పడడం మనమింకా మరిచి పోలేదు. కార్మిక కర్షక శ్రామిక లోకం పని దొరక్క, కరోనా క్రమశిక్షణ పాటిస్తూ కుటుంబాలను పోషించడం కష్టం అయ్యింది. కోవిడ్-19 దుష్ప్రభావం అన్ని వర్గాల ప్రజలపై పడినప్పటికీ కార్మిక శ్రామిక లోకపు ధీనులపై అధికంగా పడింది.

**పరి'శ్రమ'లోనే శ్రమ ఉంది:**

ప్రపంచంలో ఏ మూలన ఏ దుర్ఘటన జరిగినా తొలి దెబ్బ మాత్రం పేద బడుగు బలహీన వర్గాల బతుకుల మీద మాత్రమే పడడం జరుతున్నది. కార్మికులు లేనిదే ప్రగతిరథం సాగదు, పరిశ్రమలు కదలవు. పరి'శ్రమ'లోనే శ్రామికుడి 'శ్రమ' దాగి ఉన్నది. దేశ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధి మె?త్తం కార్మికుల కండరాల మీదనే ఆధారపడి ఉంటుంది. శ్రామిక వర్గాలే వ్యవసాయ, పారిశ్రామిక పురోగతికి పుణాదులుగా నిలబడి చేమటోడ్చుతారు. శ్రామికలోకం చల్లగా ఉంటేనే సమాజం సర్వతోముఖాభివృద్ధి చెందినట్లుగా ప్రమాణీకరించాలి. దేశ ప్రతిరథానికి కార్మికులే చక్రాలు, శ్రామికుల చెమట చుక్కలే ఇంధనాలుగా నిలుస్తున్నాయి.

దేశాభివృద్ధిలో కార్మిక, కర్షక, శ్రామిక వర్గాల కృషి అనన్యసామాన్యం. కార్మిక, కార్షక, శ్రామిక లోకాన్ని కళ్ళల్లో పెట్టుకొని చూసుకుంటూ, వారి కళ్ళల్లో ఆనంద భాష్పాలను ఆవిష్కరిద్దాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# జల ప్రవాహం పై తేలియాడే సౌరశక్తి సంబంధి సాంకేతికత ను భారతదేశం లో అమలు పరచడం కోసం నార్వే కు చెందిన కంపెనీతో జట్టు కట్టనున్న ఎన్‌హెచ్‌పిసి లిమిటెడ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:జల ప్రవాహం మీద స్థాపించినటువంటి తేలియాడే సౌర శక్తి పరిశ్రమ (ఫ్లోటింగ్ సోలర్ ఇండస్ట్రి) కు ఒక నిర్దిష్ట సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేది గా కార్యకలాపాల ను నిర్వహిస్తున్నటువంటి మెసర్స్ ఓశన్ సన్ అనే పేరు కలిగిన నార్వే కంపెనీ ఒకదాని తో ఓ అవగాహన పూర్వక ఒప్పంద పత్రం పైన ఎన్‌హెచ్‌పిసి లిమిటెడ్ సంతకాలు చేసింది. ఎన్‌హెచ్‌పిసి లిమిటెడ్ భారతదేశం లో విద్యుత్తు అభివృద్ధి రంగం లో అతి పెద్ద సంస్థ గా ఉంది. ఎమ్ఒయు లో పేర్కొన్న ప్రకారం, ఫోటోవోల్టాయిక్ ఫలకాల పై ఆధారపడి పని చేసేటటువంటి ఓశన్ సన్ యొక్క ఫ్లోటింగ్ సోలర్ ఎనర్జీ టెక్నాలజీ ని ఆచరణ లోకి తీసుకు రావడం కోసం సహకారం ప్రధానం అయినటువంటి ప్రముఖ రంగాల ను ఎన్‌హెచ్‌పిసి మరియు ఓశన్ సన్ లు అన్వేషించనున్నాయి. ఈ విధమైన ఫలకాల ను ఎన్‌హెచ్‌పిసి గుర్తించే సంబంధిత స్థలాల లో హైడ్రో-ఇలాస్టిక్ మెమ్బ్రేన్ స్ పై అమర్చడం జరుగుతుంది.

ఈ ఒప్పందం ఎన్‌హెచ్‌పిసి యొక్క దీర్ఘకాలిక అభివృద్ధి మరియు నవీకరణ యోగ్య శక్తి ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచాలనేప్యాసల లో భాగం. ఎన్ హెచ్ పిసి జల విద్యుత్తు అభివృద్ధి ఒక్కటే కాకుండా సౌర, పవన మరియు గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల వంటి విభిన్న నవీకరణ యోగ్య శక్తి ప్రాజెక్టుల లో కూడా నిమగ్నం అయి ఉన్నది.

ఎమ్ఒయు పైన ఎన్‌హెచ్‌పిసి కార్యనిర్వాహక సంచాలకుడు (రీన్యూవబుల్ ఎనర్జీ ఎండ్ గ్రీన్ హైడ్రోజన్) శ్రీ వి. ఆర్. శ్రీవాత్సవ తో పాటు ఓశన్ సన్ యొక్క ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ క్రిస్టియన్ టోర్ వాల్డ్ లు 2024 ఏప్రిల్ 29 వ తేదీ నాడు హైబ్రిడ్ పద్ధతి లో సంతకాలు చేశారు. ఈ సంతకాల కార్యక్రమం లో పాలుపంచుకొన్నవారి లో భారతదేశం లో నార్వే రాయబారి మే-ఎలిన్ స్టేనర్ గారు; ఎన్‌హెచ్‌పిసి సంచాలకుడు, సాంకేతిక విషయాలు శ్రీ రాజ్ కుమార్ చౌధరీ మరియు ఎన్‌హెచ్‌పిసి కార్యనిర్వాహక సంచాలకుడు (స్ట్రటిజి బిజినెస్ డివెలప్‌మెంట్ ఒ కన్సల్టెన్సీ) శ్రీ రజత్ గుప్తా లు న్యూ ఢిల్లీ లోని నార్వే రాయబార కార్యాలయం నుండి, నార్వే లో భారత రాయబారి డాక్టర్ శ్రీ ఎక్వినో విమల్ ఓస్లో నుండి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# 7.34 శాతం జిఎస్ 2064' ల అమ్మకం (రి-ఇశ్యూ) కోసం వేలం పాట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:భారత ప్రభుత్వం (జిఒఐ) (తి) ధర ఆధారిత వేలం, వివిధ ధరల పద్ధతి యొక్క మాధ్యం ద్వారా 6,000 కోట్ల రూపాయల (నామినల్) నోటిఫై చేసిన సొమ్ము కోసం "7.33 శాతం ప్రభుత్వ సెక్యూరిటీ 2026" , (తితి) ధర ఆధారిత వేలం, వివిధ ధరల పద్ధతి యొక్క మాధ్యం ద్వారా 10,000 కోట్ల రూపాయల (నామినల్) నోటిఫై చేసిన సొమ్ము కోసం "7.23 శాతం ప్రభుత్వ సెక్యూరిటీ 2039" మరియు (తితితి) ధర ఆధారిత వేలం, వివిధ ధరల పద్ధతి యొక్క మాధ్యం ద్వారా "7.34 శాతం శాతం ప్రభుత్వ సెక్యూరిటీ 2064" ల విక్రయం (తిరిగి జారీ) జరుగుతుందని ప్రకటించింది. పైన పేర్కొన్న ప్రతి ఒక్క హామీపత్రం విభాగం లో 2,000 కోట్ల రూపాయల వరకు అదనపు సబ్‌స్క్రిప్షను ను అట్టిపెట్టుకొనే ఐచ్ఛికం భారత ప్రభుత్వానికి (జిఒఐ) ఉంటుంది. ఈ వేలం పాటల ను ముంబయి, ఫోర్ట్ ప్రాంతం లో గల భారతీయ రిజర్వు బ్యాంకు యొక్క ముంబయి కార్యాలయం లో 2024 మే నెల 3 వ తేదీ న (శుక్రవారం) నిర్వహించడం జరుగుతుంది.

హామీపత్రాల అమ్మకం తాలూకు నోటిఫై చేసిన రాశి లో 5 శాతం వరకు సొమ్ము ను ప్రభుత్వ హామీపత్రాల యొక్క వేలం లో నాన్-కంపెటిటివ్ బిడింగ్ ఫెసిలిటి స్కీము ప్రకారం అర్హత కలిగిన వ్యక్తుల కు మరియు సంస్థల కు కేటాయించడం జరుగుతుంది.

వేలం కోసం పోటీ ఉండేటటువంటి తరహా బిడ్ లను మరి యు పోటీ కి తావు ఉండనటువంటి తరహా బిడ్ లను ఈ రెండు రకాల బిడ్ లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్ బేంకింగ్ సొల్యూశన్ (ఇ-కుబేర్) సిస్టమ్ లో ఎలక్ట్రానిక్ ఫార్మేట్ లో 2024 మే నెల 3 వ తేదీ న దాఖలు చేయవలసి ఉంటుంది. పోటీ కి తావు ఉండనటువంటి బిడ్ లను ఉదయం పూట 10 గంటల 30 నిమిషాలు మొదలుకొని ఉదయం 11 గంటల కాలం మధ్య లో దాఖలు చేయాలి; పోటీ ఉండేటటువంటి బిడ్ లను ఉదయం పూట 10 గంటల 30 నిమిషాలు మొదలుకొని ఉదయం పూట 11 గంటల 30 నిమిషాల కాలం లోపల దాఖలు చేయవలసి ఉంటుంది. వేలం ల తాలూకు ఫలితాలను 2024 మే నెల 3 వ తేదీ (శుక్రవారం) నాడు ప్రకటించడం జరుగుతుంది. మరి, విజేతలు గా నిలచిన బిడ్డర్ లు 2024 మే నెల 6 వ తేదీ (సోమవారం) చెల్లింపు ను జరపవలసి ఉంటుంది.

ఈ హామీపత్రాలు భారతీయ రిజర్వు బ్యాంకు ద్వారా కాలానుగుణం గా నవరణల కు లోబడి ఉండేటటువంటి 2018 జులై 2024 వ తేదీ న జారీ అయిన సర్క్యులర్ సంఖ్య: ఆర్‌బిఐ/2018-19/25 ప్రకారం "కేంద్ర ప్రభుత్వం యొక్క సెక్యూరిటీల లో ఏ రోజు న జారీ అయ్యాయి అనే లావాదేవీల కు సంబంధించిన మార్గదర్శక సూత్రాల కు అనుగుణం గా "జారీ అయిన కాలం" విభాగం లో ట్రేడింగు కు అర్హం అవుతాయి.

## చేపలు పట్టే భారతీయ పడవ లో 173 కిలోగ్రాముల మత్తుపదార్థాల ను తీసుకుపోతుండగా జప్తు చేసిన ఐసిజి మరియు ఎటిఎస్ గుజరాత్; పడవ ను నడుపుతున్న ఇద్దరి ని అరెస్టు చేయడమైంది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:భారతీయ కోస్తా తీర రక్షక దళం (ఐసిజి) మరియు గుజరాత్ కు చెందిన ఉగ్రవాద వ్యతిరేక దళం (ఎటిఎస్) లు సమన్వయభరితంగా అరేబియా సముద్రం లో సాగించిన ఒక ప్రయాస లో, 173 కిలోగ్రాముల మాదక ద్రవ్యాల ను తరలిస్తున్న ఒక భారతీయ చేపలు పట్టే పడవ ను జప్తు చేసి, ఆ పడవ లో ప్రయాణిస్తున్న ఇద్దరు నేరగాళ్ల ను అరెస్టు చేయడమైంది.

ఎటిఎస్ గుజరాత్ అందించిన ఒక నిర్దిష్టమైనటువంటి మరియు విశ్వసనీయమైనటువంటి రహస్య సమాచారాన్ని అందుకొని ఐసిజి తన నౌకల ను వ్యూహాత్మకం గా రంగం లోకి దింపి, అనుమానిత పడవ యొక్క ఆచూకీ ని గుర్తించడం కోసం సమగ్ర నిఘా ను పెట్టింది. ఆ పడవ ఆచూకీ ని కనుగొన్న తరువాత చేపట్టిన దర్యాప్తు లో తమకు అందిన సమాచారం ఖచ్చితమైందే అని నిర్ధారణ కావడం తో, ఆ పడవ లో ఉన్న వారు మత్తు పదార్థాల దొంగ రవాణా ను చేపడుతున్నారన్న సంగతి తేటతెల్లం అయింది. వారి ప్రమేయాన్ని గురించిన తదుపరి దర్యాప్తు పురోగమిస్తున్నది.

# ఇండో-మయన్మార్ సరిహద్దులో భారీ సంఖ్యలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్న అసోం రైఫిల్స్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:నాగాలాండ్‌లో అసోం రైఫిల్స్ అతి భారీ కుట్రను సమర్థవంతంగా అడ్డుకున్నారు. ఇండో-మయన్మార్ సరిహద్దులో పెద్ద సంఖ్యలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. కచ్చితమైన నిఘా సమాచారంతో, 29 ఏప్రిల్ 2024 తెల్లవారుజామున సోదాలు జరిపిన అసోం రైఫిల్స్, మోన్ జిల్లాలోని ఇండో-మయన్మార్ సరిహద్దుకు సమీపంలో విధ్వంసకర ఆయుధాలను జప్తు చేశారు. ఈ తనిఖీల్లో ఒక వ్యక్తిని కూడా పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాల్లో 11 మోర్టార్ ట్యూబ్‌లు (81 ఎంఎం), 04 ట్యూబ్‌లు (106 ఎంఎం) 10 పిస్టల్‌లు, 198 చేతి రేడియో సెట్‌లు, ఒక శాటిలైట్ ఫోన్, ఒక ద్విచక్ర వాహనం, ఒక బొలెరో వాహనం ఉన్నాయి.

సరిహద్దు ప్రాంతానికి దగ్గరలో ఇంత భారీ స్థాయిలో శక్తిమంతమైన ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం కలకలం రేపింది. దేశ సరిహద్దుల్ని పటిష్టం చేస్తూ అస్సాం రైఫిల్స్ చేపట్టిన ఆపరేషన్‌లో పెద్ద విజయం దక్కింది. ఆ ప్రాంతంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నిస్తున్న విద్రోహ శక్తుల కుతంత్రాలకు ఇది ఎదురు దెబ్బ.

పట్టుకున్న వ్యక్తిని, స్వాధీనం చేసుకున్న వస్తువులను అసోం రైఫిల్స్ నాగాలాండ్ పోలీసులకు అప్పగించారు. అత్యంత అప్రమత్తతతో వ్యవహరించిన అసోం రైఫిల్స్, విద్రోహ శక్తుల హింసాత్మక ప్రణాళికలను విజయవంతంగా తిప్పికొట్టారు.




## కనకదుర్గమ్మకు కానుకల వర్షం..

విజయవాడ ఏప్రిల్ 30:: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొలువైయున్న కనకదుర్గమ్మ వారికి భక్తులు పెద్ద ఎత్తున మొక్కలు చెల్లించుకున్నారు. నిత్యం అమ్మవారి దర్శనానికి వచ్చే వేల సంఖ్యలో భక్తులు తమ శక్తి మేర బంగారం, వెండితో పాటు నగదును అమ్మవారికి కానుకలుగా చెల్లిస్తుంటారు. ఇదే సమయంలో దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు కూడా అమ్మవారికి కానుకగా పెద్ద ఎత్తున డాలర్లను సమర్పించుకున్నారు. ఈ నేపథ్యంలో అమ్మవారి ఆలయంలోని హుండీల లెక్కింపుని ఆలయ అధికారులు మంగళవారం చేపట్టారు. ఆలయంలోని మహా మండపం ఆరవ అంతస్తులో గడిచిన 15 రోజులకు సంబంధించిన హుండీల లెక్కింపును ఆలయ ఈవో కేఎస్ రామారావు సమక్షంలో నిర్వహించారు.

15రోజులకు సంబంధించిన హుండీల్లో లభించిన నగదు రూ.1, 91,27,261లు ఉండగా, కానుకల రూపంలో బంగారం 370 గ్రాములు, వెండి 3 కేజీల 850 గ్రాములు భక్తులు హుండీ ద్వారా అమ్మవారికి కానుకలను సమర్పించుకున్నారు. అలాగే విదేశీ కరెన్సీ కి సంబంధించి యు ఎస్ ఏ 516 డాలర్లు, ఓమన్ 100 బైసా, యు కే 20 పౌండ్లు, ఇంగ్లాండ్ 40 పౌండ్లు, ఆస్ట్రేలియా 100 డాలర్లు, కేనెడా 15 డాలర్లు, యూరో 5 యూరోలు, సింగపూర్ 2 డాలర్లు, యుఏఈ 25 దిర్హమ్స్, కువైట్ 1 దినార్, కతర్ 24 రియాల్స్, కొరియా 1000 వాన్ లను భక్తులు అమ్మవారికి సమర్పించుకున్నారు. ఆన్లైన్ ఈ హుండీ ద్వారా భక్తులు రూ. 44,831లు చెల్లించుకున్నారు.

# చంద్రబాబుది బోగస్ రిపోర్టు..వైసీపీది ప్రోగ్రెస్.. కార్డు: జగన్

**-దోచుకోవటం దాచుకోవటమే వారికి తెలుసు**
**-బాబు వస్తే ఉద్యోగాలు రావు**
**-సంక్షేమ పథకాలు ఉండవు**
**-పెన్షన్ల పంపిణీలోనూ కుట్ర**
**-పేదల భవిష్యత్తు అంధకారమే?**
**-ఇంటింట అభివృద్ధి వైసీపీతోనే**
**-ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి**
**-టంగుటూరు సభలో సీఎం జగన్**

అమరావతి, ఏప్రిల్ 30:చంద్రబాబుకి ఓటేయడమంటే మళ్లీ మోసపోవడమేనని ఏపీ సీఎం జగన్ అన్నారు. ఒంగోలు లోక్?సభ పరిధి, కొండేపి నియోజకవర్గం టంగుటూరులో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో జగన్ ప్రసంగించారు. జగన్?కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని, పొరపాటున చంద్రబాబుకి ఓటేస్తే పథకాలన్నీ ముగిసి పోతాయని సంచలన కామెంట్స్? చేశారు. చంద్రబాబుకి ఓటేస్తే చంద్రముఖి నిద్ర లేస్తుంది.. ఐదేళ్లపాటు ప్రజల రక్తం తాగుగుతుందన్నారు. ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కాదు.. పేదల భవిష్యత్తును నిర్ణయిస్తాయన్నారు. ఓటేసే ముందు ఎవరిది బోగస్ రిపోర్టో గమనించాలని జగన్ విజ్ఞప్తి చేశారు.

**ఉద్యోగాల పేరిట బాబు మోసం చేశారు..**

జాబ్ రావాలంటే బాబు రావాలనే మాటలు గుర్తున్నాయా?. ఇంటింటికీ ఉద్యోగం ఇస్తానని చెప్పి చంద్రబాబు మోసం చేశారని సీఎం జగన్ అన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు కేవలం 31 వేల ఉద్యోగాలిచ్చాడని, మనం 58 నెలల కాలంలో 2 లక్షలకు పైగా ఉద్యోగాలిచ్చామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో మనది ప్రోగ్రెస్ కార్డు.. చంద్రబాబుది బోగస్ కార్డు అని వివరించారు. వ్యవసాయం, రైతుల విషయంలో రుణమాఫీ అని మోసం చేశారన్నారు. బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారం విడిపించలేదు.. పెట్టుబడి సాయం ఇచ్చారా?, సబ్సిడీ ఇచ్చిందా అని ప్రశ్నించారు. సున్నా వడ్డీ ఈ పెద్ద మనిషి ఇచ్చాడా?, మీ బిడ్డ జగన్ ఇచ్చాడా? ఆలోచించాలన్నారు. వ్యవసాయం దండగా అని చంద్రబాబు మాట్లాడింది నిజం కాదా అన్నారు. బషీర్ బాగ్ లో రైతులపైకాల్పులు జరిపించింది, ఉచిత కరెంట్ ఇస్తే బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని అంది చంద్రబాబు అన్నారన్నారు. రైతుల్ని నిట్టనిలువుగా ముంచిన చంద్రబాబుది బోగస్ రిపోర్ట్ కాదా? అని జగన్ ప్రశ్నించారు.

**పెన్షన్ల పంపిణీలోనూ కుట్రే**

ఓ చంద్రబాబూ.. ఇంటింటా ప్రతీ కుటుంబంలో వెలుగులు



నింపింది ఎవరు?, పేదల సంకెళ్లను తెంచుకునేలా చదువుతో బాగు చేయించింది ఎవరు? అని ప్రశ్నించారు. నాడు నేడుతో విద్యా వ్యవస్థలో మార్పులు తెచ్చింది ఎవరు?, మీ హయాంలో ఎప్పుడైనా ఇలాంటి అభివృద్ధి జరిగిందా అని జగన్ అన్నారు. పచ్చ కామెర్లు వచ్చాయా?. కళ్లెదుట కనిపిస్తున్న రిపోర్టు కనిపించడం లేదా? అని మండిపడ్డారు. బాబు చేస్తున్న మరో దుర్మార్గం పెన్షన్ల విషయంలో కుట్ర అన్నారు. 14 ఏళ్లు సీఎంగా ఉండి అవ్వాతాతల కష్టాలను ఏనాడైనా పట్టించుకున్నాడా?, పెన్షన్లను ఇంటికే అందిస్తున్న ఘనత మీ బిడ్డది అన్నారు. చంద్రబాబు కుట్రలు చేస్తూనే నెపం మీ బిడ్డ జగన్ పై నెట్టే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. మళ్లీ మానపై ఆరోపణలు చేయడం కంటే దిగజారుడు తనం ఉందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**దోచుకుని పంచుకోవటమే.. పని**

చంద్రబాబు హయాంలో ఏనాడూ మంచి చేసిన చరిత్రలేదని, ధ్యాస దోచుకోవడం, దోచుకోవడం పంచుకోవడం మీద కాబట్టే అక్కాచెల్లెమ్మలకు న్యాయం జరగలేదని జగన్ అన్నారు. ఎవరి విశ్వసనీయత ఏమిటి అనేది అందరూ తెలుసుకోవాలన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన ప్రధాన హామీలు.. చేసిన మోసం గుర్తున్నాయా అన్నారు. ఇంటింటికి జాబ్ ఇస్తా అన్నారు, ఉద్యోగం ఇవ్వలేకపోతే కనీసం నిరుద్యోగ భృతి అయినా ఇస్తా అన్నారు. కనీసం ఒక్క రూపాయి కూడా చంద్రబాబు ఇవ్వలేదని దుయ్యబట్టారు. వలంటీర్లు మన ఇంటికి మళ్లీ రావాలి అంటే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్ళీ రావాలి.. ఎన్నికలుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలి అంటే జగన్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలన్నారు. కొండేపిలో మంచి వ్యక్తి మంత్రి ఆదిమూలపు సురేష్ ను గెలిపించాలన్నారు. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# న్యూఢిల్లీలో క్లిష్టమైన ఖనిజాలపై రెండు రోజుల సదస్సు




న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:కీలకమైన ఖనిజాల ఉత్పత్తిని ఎక్కువ చేయడం, సామర్థ్య పెంపుదల అనే అంశంపై రెండు రోజుల పాటు జరగనున్న సదస్సు ఈరోజు న్యూఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో ప్రారంభమైంది. కీలకమైన ఖనిజాల శుద్ధి , ప్రాసెసింగ్‌లో సహకారం , ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ ఈ సదస్సును ఏర్పాటు చేసింది. గనుల కార్యదర్శి శ్రీ వి ఎల్ కాంతారావు సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

సదస్సులో భూమి ఉపరితలం, సముద్రంలో లభించే వివిధ ఖనిజాల వివరాలపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రదర్శన ద్వారా కీలక ఖనిజాల కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందించారు.

ప్రారంభ సమావేశంలో ప్రసంగించిన శ్రీ కాంతారావు దేశాభివృద్ధిలో ఖనిజ రంగం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

దేశ ఇంధన అవసరాలు తీర్చడానికి కీలక ఖనిజాల ఆవిష్కరణ వేగంగా జరగాలన్నారు. దేశ అవసరాలు, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఖనిజ అన్వేషణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని శ్రీ కాంతారావు తెలిపారు.

దేశీయ ఖనిజాల అన్వేషణ , ఉత్పత్తిని వేగవంతం చేసే లక్ష్యంతో మినరల్ బ్లాక్ వేలం సహా ఇటీవల ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలను ఆయన వివరించారు. సదస్సు లో శక్తి సస్టైనబుల్ ఎనర్జీ ఫౌండేషన్ తో గనుల మంత్రిత్వ శాఖ ఒక అవగాహన ఒప్పందంపై (ఓఎు) సంతకం చేసింది. ఈ ఒప్పందం ప్రకారం గనుల మంత్రిత్వ శాఖ, శక్తి సస్టైనబుల్ ఎనర్జీ ఫౌండేషన్, కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ , తెరి కలిసి వివిధ కార్యక్రమాలు చేపడతాయి. భారతదేశ ఆర్థిక అభివృద్ధి, జాతీయ ఇంధన భద్రత, తక్కువ-కార్బన్ శక్తి పరివర్తనకు అవసరమైన కీలక ఖనిజ రంగంలో సాంకేతిక సహకారం అందించడానికి ఈ ఒప్పందం దోహదపడుతుంది.

దేశంలో శుద్ధి, ఖనిజాల వెలికి తీయడానికి అవసరమైన సామర్థ్యాలను పెంపొందించడం, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనువైన వ్యూహాల వంటి కీలకమైన అంశాలపై సదస్సులో నిపుణులు చర్చలు జరిపారు.

హైదరాబాద్ ఐఐటీ లో ఇండో-ఆస్ట్రేలియన్ క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ నెలకొల్పడం, ఖనిజ రంగం అభివృద్ధికి అవసరమైన పరిశోధన అభివృద్ధి కార్యక్రమాల కోసం మౌలిక సదుపాయాలు కల్పించడానికి మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలపై సదస్సులో చర్చలు జరిగాయి.

ప్రారంభ కార్యక్రమం అనంతరం నిర్వహించిన సాంకేతిక సదస్సులో ప్రైవేటు కంపెనీలు, పరిశోధన అభివృద్ధి సంస్థలు, విద్యా సంస్థలు,జిఎస్ఐ ,ఎన్ఎఫ్ టీడీసీ తదితర సంస్థలు కీలకమైన ఖనిజాల శుద్ధి, ప్రాసెస్ రంగాల్లో భారతదేశంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఖనిజాల లభ్యత, సాంకేతిక అంశాల పై సాంకేతిక సదస్సు జరిగింది.

ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సమర్థవంతమైన ప్రాసెసింగ్ టెక్నాలజీ అవసరం ఉందని గనుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ వీణా కుమారి డి తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలు, ఇంధన నిల్వ సాంకేతికతలు లాంటి కీలక రంగాల్లో అగ్రగామిగా ఉన్న భారతదేశ సామర్థ్యాన్ని ఆమె వివరించారు. , బలమైన దేశీయ సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.

రెండు రోజుల సదస్సులో ఖనిజ రంగానికి చెందిన వివిధ అంశాలను చర్చిస్తారు. ఖనిజ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచ కేంద్రంగాభారతదేశాన్ని అభివృద్ధి చేయడం, కీలకమైన ఖనిజాల రంగంలో స్వీయ-ఆధారిత ,ప్రపంచవ్యాప్తంగా పోటీ పడటానికి అమలు చేయాల్సిన చర్యలను సదస్సులో చర్చిస్తారు.

# తక్కువ మార్కులు వచ్చాయని అడిగినందుకు తల్లిని కత్తితో పొడిచిన కూతురు

**-కుమార్తెను తల్లి పొడవడంతో కూతురు మృతి**

బెంగళూరు ఏప్రిల్30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): ఇంటర్ ఫలితాలలో తక్కువ మార్కులు వచ్చాయని అడిగినందుకు తల్లిని కుమార్తె కత్తితో పొడిచింది. అనంతరం అదే కత్తి లాక్కొని కుమార్తెను తల్లి పొడవడంతో ఆమె మృతి చెందిన సంఘటన కర్నాటక రాష్ట్రంలోని మల్లేశ్వరం ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?. బనశంకరి ప్రాంతంలో పద్మజ(40) తన కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తోంది. ఇంటర్ ఫలితాలలో కుమార్తె సాహితికి(19) 40 మార్కులు తక్కువ రావడంతో ఆమెను తల్లి పలుమార్లు ప్రశ్నించింది. కోపంతో రగిలిపోయిన కూతురు కత్తి తీసుకొని తల్లిని పొడించింది. అదే కత్తి తీసుకొని తల్లి కుమార్తెను పొడవడంతో ఆమె ఘటనా స్థలంలోనే చనిపోయింది. తీవ్రంగా గాయపడిన తల్లిని ఆస్పత్రికి తరలించారు. పద్మజ పరిస్థితి కూడా విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీజేపీ, టీడీపీ, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల..

అమరావతి, ఏప్రిల్ 30:ఏపీ ఎన్నికల కు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడుదల చేసింది. ఉండవల్లిలో టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతలు దీన్ని ఆవిష్కరించారు. చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, భాజపా రాష్ట్ర ఇన్చార్జ్ సిద్ధార్థనాథ్ సింగ్ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మ్యానిపెస్టలోని ముఖ్యమైన హామీలు ..**

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం.

ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు అందజేత.

నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3 వేల చొప్పున భృతి.

యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు.

ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్. స్వచ్ఛమైన తాగునీటి సరఫరా.

'తల్లికి వందనం' కింద చదువుకుంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం.

రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం.

ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్.

ప్రతి పేద కుటుంబానికి రెండు సెంట్ల ఇంటి స్థలం. నాణ్యమైన సామగ్రితో మంచి ఇంటి నిర్మాణం.

ఇసుక ఉచితం.

భూ హక్కు చట్టం రద్దు.

సముద్ర వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20వేల సాయం.

ఇసుక ఉచితం.

భూ హక్కు చట్టం రద్దు.

సముద్ర వేట విరామ సమయంలో మత్స్యకారులకు రూ.20వేల సాయం.

బోట్ల మరమ్మతులకు ఆర్థిక సాయం.

చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు.

బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం.

వృద్ధాప్య పింఛను నెలకు రూ.4వేలు, పెంచిన పింఛను ఏప్రిల్-2024 నుంచి అమలు.

బీసీలకు 50ఏళ్లకు నెలకు రూ.4వేల పింఛను.

రాజధానిగా అమరావతి కొనసాగింపు.

కలలకు రెక్కలు పథకం ద్వారా వడ్డీలేని రుణాలు.

ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలకు రూ.10లక్షల రాయితీ,

ఎన్డీయే తెచ్చిన 10శాతం ఈబీసీ రిజర్వేషన్లు అమలు.

చట్టసభల్లో బీసీలకు 18శాతం రిజర్వేషన్ల కోసం కేంద్రంతో సంప్రదింపులు,

బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.1.50లక్షల కోట్లు ఖర్చు.

ఉద్యోగుల సీపీఎస్ సమీక్షించి సరైన పరిష్కార మార్గం సూచిస్తాం.

ఔట్ సోర్సింగ్, అంగన్వాడీ ఉద్యోగులకు న్యాయం చేస్తాం.

వాలంటీర్లకు రూ.10వేల గౌరవ వేతనం.

కాపు సంక్షేమం కోసం రూ.15వేల కోట్లు ఖర్చు చేస్తాం.

ఆదరణ పథకం కింద ఏటా రూ.5 వేల కోట్లతో పరికరాలు.

అగ్రవర్ణాల్లో ఉండే పేదలకు కూడా న్యాయం చేస్తాం.

దోబీ ఘాట్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.

ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకు రూ.25 వేల గౌరవ వేతనం.

గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10శాతం రిజర్వేషన్లు.

చేనేత మరమగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.

# పతంజలి వ్యాపార ప్రకటనలపై చర్యలు ఎందుకు లేవు?

## ఉత్తరాఖండ్ రాష్ట్ర లైసెన్సింగ్ అథారిటీని తీవ్రంగా మందలించిన సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ ఏప్రిల్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): పతంజలి ఆయుర్వేద లిమిటెడ్‌కు సంబంధించిన తప్పుదారి పట్టించే వ్యాపార ప్రకటనల కేసులో చర్యలు తీసుకోనందుకు ఉత్తరాఖండ్ రాష్ట్ర లైసెన్సింగ్ అథారిటీని సుప్రీం కోర్టు మంగళవారం తీవ్రంగా మందలించింది. సంస్థ ఇచ్చిన వివరణపై అసంతృప్తి వ్యక్తం చేసిన జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానులాతో కూడిన ధర్మాసనం ఏప్రిల్ 19న సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీచేసిన తర్వాత లైసెన్సింగ్ అథారిటీ నుంచి చర్యలు మొదలైనట్లు కనపడుతోందని పేర్కొంది.మీ పట్ల సానుభూతి కలగాలంటే నిజాయితీగా మాట్లాడండి అంటూ లైసెన్సింగ్ అథారిటీని ఉద్దేశించి ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారంలో లైసెన్సింగ్ అథారిటీ చట్ట ప్రకారం చర్యలు తీసుకుందా లేదా అన్నదే తమ ప్రధాన ప్రశ్న అని ధర్మాసనం తెలిపింది. ఈ కేసు తదుపరి విచారణను మే 14వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది. ఏప్రిల్ 10న ఈ కేసు విచారణ సందర్భంగా పతంజలి ఆయుర్వేద సంస్థపై ఉత్తరాఖండ్ రాష్ట్ర లైసెన్సింగ్ అథారిటీ చర్యలు తీసుకోనందుకు ధర్మాసనం ఆక్షేపణ తెలియచేసింది.ఉద్దేశపూర్వకంగానే కళ్లు మూసుకున్న లైసెన్సింగ్ అథారిటీని ఊరికే వదలిపెట్టబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా..యోగాగురు రాందేవ్‌కు చెందిన పతంజలి ఫార్మసీ కంపెనీలు తయారుచేస్తున్న 14 ఉత్పత్తుల తయారీ లైసెన్సులను ఉత్తరాఖండ్ ఔషధ నియంత్రణా సంస్థ సోమవారం సస్పెండ్ చేసింది. ఆ మందుల సామర్థం గురించి పదేపదే తప్పుదారి పట్టించే వ్యాపార ప్రకటనలు ప్రచురిస్తున్నందుకు వాటి తయారీ లైసెన్సులను నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం తన ఉత్తర్వులో పేర్కొంది. లైసెన్సులు సస్పెండ్ చేసిన మందులలో ఆస్తమా, బ్రాంకటీస్, డయాబెటీస్ కోసం బాబా రాందేవ్ కంపెనీ తయారు చేసే సాంప్రదాయక మందులు ఉన్నాయి.

# ఫ్రీ సింబల్ విషయంలో పున సమీక్ష చేయాలి-ఎంపీ అభ్యర్థి శివనాద్

అమరావతి, ఏప్రిల్ 30: జనసేన పార్టీ ఓట్లు కొల్లగొట్టేందుకు వైసిపి చీఫ్ ట్రిక్స్ ప్లే చేస్తుందని బిజెపి జనసేన పార్టీలు బలపరిచిన విజయవాడ లోక్‌సభ టీడీపీ ఎంపీ అభ్యర్థి కేసినేని శివనాద్ ఆరోపించారు. స్వతంత్ర అభ్యర్థులకి గ్లాస్ గుర్తు కేటాయింపు పై పునః సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా 45 డివిజన్ లో కేశినేని శివనాథ్, పశ్చిమ నియోజకవర్గంలో సుజనా చౌదరితో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. కబేళా సెంటర్ లోని కళ్యాణ్ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి మేనిఫెస్టో ఆపార్టీ కార్యకర్తలకే నీరసం తెప్పించిందన్నారు. గాజు గ్లాస్ సింబల్ ను జనసేన అభ్యర్థులు పోటీ చేసే స్థానాల్లో ఫ్రీ సింబల్ గా ఇచ్చిన అంశాన్ని పునఃసమీక్షించాలనీ డిమాండ్ చేశారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో జనసేన ఓట్లు లాక్కోవటానికి స్వతంత్ర్య అభ్యర్థలకు గాజు గ్లాస్ సింబల్ ఇచ్చారు.

వైసిపి ఎన్ని కుయుక్తులు పన్నినా?వారి ఆటలు సాగవు..ప్రజలు అప్రమత్తతో ఉన్నారనీ అన్నారు. రోజు ఉదయం సమయంలో విజయవాడ మూడు నియోజకవర్గాలు, సాయంత్రం రూరల్ ప్రాంతాల్లో పర్యటిస్తున్నాట్లు చెప్పిన ఆయన ప్రజల స్పందన బ్రహ్మాండంగా వుందన్నారు. జగన్ ను గద్దె దింపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారనీ, ప్రజలందరూ చంద్రబాబు రావాలి. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలనీ కోరుకుంటున్నట్లు తెలిపారు. సంక్షేమం కావాలి. అమరావతి కావాలని కోరుకుంటున్నారనీ, 5 కోట్ల మంది ప్రజలు వారి భవిష్యత్తు బాగు కోసం ఎన్డీయే కూటమి గెలుపు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ కోరుకున్నట్లు తెలిపారు. వైసిపి మేనిఫెస్టోకి టిడిపి మేనిఫెస్టోకి చాలా వ్యత్యాసం వుందనీ, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన వారందరికీ సంక్షేమం అందిస్తామనీ హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో లాగా కండీషన్స్ ఉండవని, అర్హులందరికీ రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

# రఘురాం రెడ్డి విజయాన్నికాంక్షిస్తూ ఓయూ జేఏసీ-టీఎస్ విద్యార్థి నేతలమద్దతు



ఖమ్మం, ఏప్రిల్ 30: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఓయూ జెఏసి- టిఎస్ జేఏసీ విద్యార్థి నేతలు పూసల రమేష్, సాగబోయిన పాపారావు, డాక్టర్ మండ్ల రవి ఆధ్వర్యంలో మద్దతు తెలిపి ప్రచార కార్ స్టిక్కర్, బ్యానర్ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశంలో నరేంద్ర మోడీ మత రాజకీయాలను, తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన కేసీఆర్ ని ప్రజలు ఓడించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులను మోసం చేసిన మోడీ, కేసీఆర్ కు నిరుద్యోగ యువతీ యువకులు ఓట్లు వేయొద్దని, రైతులను మోసం చేసిన బిజెపి, బిఆర్ఎస్ ను రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి రాహుల్ గాంధీని ప్రధాని కావాలని కాంక్షిస్తూ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. శ్రీనివాస్, లాలు, విజయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ ప్రభంజనం...



ఖమ్మం, ఏప్రిల్ 30: (నేటి నిజం ప్రతినిధి): సీపీఐ,సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ.. కూసుమంచిలో మంగళవారం నిర్వహించిన రోడ్ షో, కార్నర్ సభకు విశేష జనాదరణ లభించింది. ప్రధాన సెంటర్ మొత్తం ప్రజలతో పార్టీ శ్రేణులతో నిండింది. ఇటు ఖమ్మం రోడ్, అటు సూర్యాపేట, నేలకొండపల్లి రహదారులతో కూడిన సెంటర్లో ఎటు చూసినా..ప్రజా జాతర సందోహమే. రామసహాయం రఘురాం రెడ్డి (ఆర్ఆర్ఆర్) ప్రభంజనం కనిపించింది.

# ఎంఎంటిఎస్ స్టేషన్‌లో ఎలక్ట్రిక్ వాహనలకోసం ఛార్జ్ పాయింట్ ప్రారంభం




హైదరాబాద్ ఏప్రిల్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారతదేశంలోని ప్రముఖ ఇఎ ఛార్జర్ తయారీదారులలో ఒకటైన ట్రినిటీ క్లీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ప్రముఖ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్, ఎలక్ట్రిక్ 2-వీలర్స్, 3-వీలర్స్ మరియు 4-వీలర్స్ కోసం తమ ఫాస్ట్ ఛార్జర్‌ను హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ ఓఓూ స్టేషన్‌లో ప్రారంభించింది. ఈ నేషనల్ ప్రోగ్రామ్ డైరెక్టర్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మరియు నేషనల్ హైవే ఫర్ ఎలక్ట్రిక్ వెహికల్స్ ప్రోగ్రామ్ మెంబర్ అయిన శ్రీ అభిజీత్ సిన్హా ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు. థండర్ ప్లస్ ఛార్జింగ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, "థండర్ ప్లస్ ఇంటిగ్రేటెడ్ ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఈ ఇఎ ఛార్జింగ్ స్టేషన్లు భారతదేశంలో ఇఎలను స్వీకరించడానికి ఉత్ప్రేరకం. ట్రినిటీ క్లీన్‌టెక్ యొక్క ప్రచారానికి నేను పూర్తి మద్దతుగా ఉన్నాను, ఇక్కడ వారు ఇఎ ఛార్జింగ్ స్టేషన్‌లను యుటిలిటీలు, నివాస గేటెడ్ కమ్యూనిటీలు, వాణిజ్య సముదాయాలు మరియు హైవేలతో సహా పారిశ్రామిక ప్రాంతాలలో ఇన్‌స్టాల్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. దేశంలో ఇఎలను స్వీకరించడానికి మరియు మన పర్యావరణ లక్ష్యాలను చేరుకునేలా చేయడానికి ఇది అవసరం.ట్రినిటీ క్లీన్‌టెక్ యొక్క అత్యాధునిక ఉత్పాదక సామర్థ్యంతో తయారు చేయబడిన, 2 & 3-వీలర్ల కోసం థండర్ ప్లస్ ఆఅ ఫాస్ట్ ఛార్జర్ టైప్-6 కనెక్టర్‌తో అమర్చబడి ఉంది, దీనిని లైట్ ఎలక్ట్రిక్ వాహనాల కోసం భారత ప్రభుత్వం ఆమోదించింది.హైటెక్ సిటీ ఓఓూ స్టేషన్‌లో థండర్ ప్లస్ ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన సందర్భంగా ట్రినిటీ క్లీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ జూఖీ మాట్లాడుతూ. ఒబిట. మాట్లాడుతూ, "సైబరాబాద్, హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ 2-వీలర్స్, 3-వీలర్స్ మరియు 4-వీలర్స్ కోసం ఇది మొదటి ఆఅ ఫాస్ట్ ఛార్జర్ మరియు దేశంలో రెండవది. నగరం అంతటా థండర్ ప్లస్ ఇఎ ఛార్జింగ్ స్టేషన్లు సౌకర్యవంతంగా ఉన్నాయని నిర్ధారించుకోవడం ద్వారా ఎలక్ట్రిక్ 2-వీలర్లు, 3-వీలర్లు మరియు 4-వీలర్ల స్వీకరణను ప్రోత్సహించడం మా లక్ష్యం.

# సస్పెన్షన్ ఎత్తివేత.. కాంగ్రెస్ గూటికి సుజాత, సాజిద్ ఖాన్..



ఆదిలాబాద్, ఏప్రిల్ 30: గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ దక్కక తిరుగుబాటు చేసి సస్పెన్షన్ కు గురైన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ పై ఎట్టకేలకు పార్టీ అధిష్టానం సస్పెన్షన్ ఎత్తివేసింది. ఏఐసీసీ నుండి వచ్చిన ఆదేశాల మేరకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ సుజాత, సాజిద్ ఖాన్, సంజీవరెడ్డి, భార్గవ దేశ్పాండేలపై సస్పెన్షన్ ఎత్తివేయడంతో మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సమక్షంలో గండ్రత్ సుజాత, సుజాత, సాజిద్ ఖాన్, భార్గవ్ దేశ్పాండే తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు.

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సాదరంగా స్వాగతించి పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. కిసాన్ సెల్ జాతీయ నాయకులు కోదండ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నేతలు సుజాత, సాజిద్ వర్గాన్ని చేర్చుకోవడంతో ఆ పార్టీ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

# రేవంత్‌ను ఎప్పుడు అరెస్ట్ చేస్తున్నారు? మోదీని సూటిగా ప్రశ్నించిన జగదీష్ రెడ్డి



సూర్యపేట, ఏప్రిల్ 30: తెలంగాణలో మళ్లీ కేసీఆర్ హవా మొదలైందని, కేసీఆర్‌తోనే తమకు రక్ష అని ప్రజలు నమ్ముతున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సూర్యాపేట నియోజ కవర్గంలో ఇంటింటికి ప్రచారానికి జగదీష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సూర్యాపేట రూరల్ మండలం సోలిపేట, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పలు వార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కక్షపూరిత వైఖరి, నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలే తమకు వివరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ తోడుదొంగలే అని, వారి రాద్ధాంతాలను ప్రజలు గమించారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ లోపాయకారీ ఒప్పందాలు ఒక్కొక్కటిగా బహిర్గతమైతున్నాయని వివరించారు. బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో మొత్తం రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. నోటీసుల డ్రామాతో మోదీతో రేవంత్ లోపాయికారీ ఒప్పందం బయటపడిందన్నారు. ఆ ఒప్పందంలో భాగమే రేవంత్ కు నోటీసుల డ్రామాలు అనీ ఆరోపించారు. బీజేపీకి రేవంత్‌తో ఒప్పందం లేకుంటే కవితను అరెస్ట్ చేసినట్లు అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

# కెసిఆర్ రోడ్ షో ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ వద్దిరాజు



భద్రాద్రికొత్తగూడెం, ఏప్రిల్ 30 (నేటినిజం ప్రతినిధి) : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావులతో కలిసి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు మంగళవారం సాయంత్రం నిర్వహించనున్న రోడ్ షో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యే కాంతారావులు మార్పులు, చేర్పులకు సంబంధించి ఏర్పాట్లలో నిమగ్నమైన సిబ్బందిని ఆదేశించారు.

## బోగస్ ఓట్లపై.. జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే ధన్ పాల్ ఫిర్యాదు

నిజామాబాద్, ఏప్రిల్ 30:నిజామాబాద్ నగరంలో మైనార్టీ ప్రాంతాల్లో ఇళ్ళు లేకున్నా? ఎలాంటి చిరునామా లేకుండా బోగస్ ఓట్లను కొత్తగా జాబితాలో చేర్చి ఇందూరు నగరాన్ని మరో పాతబస్తీగా మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆరోపించారు.

మంగళవారం నగరంలోని జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కొత్తగా నమోదైన ఓటర్ లిస్టులో ఒకే అడ్రసులపై మైనారిటీల ఓట్లు భారీగా నమోదయ్యాయని తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు అర్బన్ ఎమ్మెల్యే తెలిపారు. బోగస్ ఓటర్లను ఓటు వేయకుండా చూడాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. బోగస్ ఓటర్ల విషయమై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపిస్తానని చెప్పినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

### అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్..

అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్ అని అర్బన్ ఎమ్మెల్యే ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కేవలం ఒక వర్గానికి కోసం ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నించాడు. ఇప్పటివరకు ఆరోగ్యానికి స్పష్టత ఇవ్వలేదని.. 420 హామీలు 420 గానే మారాయని ఎద్దేవా చేశారు. ప్రచారానికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు 6 గ్యారంటీలు ఎక్కడా అని ప్రజలు నిలదీస్తున్నారని తెలిపారు. బీజేపీకి ప్రజల్లో రోజురోజుకూ వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీజేపీ పై కాంగ్రెస్ బురద జల్లుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోదీ కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ పేరును ఛార్జిషీట్‌లో చేర్పించినందుకే సుధాకర్ రెడ్డికి ఏజి పదవి

**-కుమారుడిగా ఉండి కూడా తండ్రి పేరును చేర్చడం దుర్మార్గం**

**-వైఎస్ఆర్ పేరు లేకుంటే కేసు నుంచి బయటపడడం అసాధ్యమనే కేసు**


**-ఎపిసిసి ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల**

అమరావతి ఏప్రిల్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సిబిఐ ఛార్జిషీట్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేరు కాంగ్రెస్ పార్టీ చేర్చలేదని ఎపిసిసి ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల తెలిపారు. కోనసీమ జిల్లా రావులపాలెంలో ఎపిసిసి ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల మీడియాతో మాట్లాడారు. ఇప్పుడు ఎఎజిగా ఉన్న సుధాకర్ రెడ్డి ఛార్జిషీట్‌లో చేర్చారని, వైఎస్ఆర్ పేరు లేకుంటే కేసు నుంచి బయట పడడం అసాధ్యమనే కేసు వేశారని గుర్తు చేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టు, సిబిఐ కోర్టుల్లో సుధాకర్ రెడ్డి పిటిషన్లు వేశారని, సుధాకర్ రెడ్డి పిటిషన్ల మేరకే వైఎస్ పేరును సిబిఐ ఛార్జిషీట్‌లో చేర్చిందన్నారు. కన్నతండ్రి పేరును కూడా జగన్ ఛార్జిషీట్‌లో చేర్పించారని, కుమారుడిగా ఉండి కూడా తండ్రి పేరును అంత దుర్మార్గంగా ఏలా చేర్చుతారని ప్రశ్నించారు. వైఎస్ఆర్ పేరును ఛార్జిషీట్‌లో చేర్పినందుకే సుధాకర్ రెడ్డికి ఎఎజి పదవి కట్టబెట్టారని చురకలంటించారు. జగన్ ముఖ్యమంత్రి అయిన ఆరు రోజుల్లోనే సుధాకర్ రెడ్డికి ఎఎజి పదవి కట్టబెట్టారని, వైఎస్ఆర్ పేరును కుమారుడే ఛార్జిషీట్‌లో చేర్పించడం దుర్మార్గం, సిగ్గుచేటు అని వైఎస్ షర్మిల విమర్శించారు. స్వార్థంతోనే సిబిఐ ఛార్జిషీట్‌లో వైఎస్ పేరును జగన్ చేర్పించారని దుయ్యబట్టారు.



# హక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తులకు వారి కలలను సాకారం చేస్తా

**-జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల స్వతంత్ర అభ్యర్థి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్..**




సంగారెడ్డి ఏప్రిల్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సంగారెడ్డి జిల్లా, సదాశిపేట పట్టణ స్థానిక కార్యాలయంలో కార్యకర్తల సమక్షంలో పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన సమావేశంలో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ ల లోని 14 నియోజకవర్గాలలో ప్రజలకు ధైర్యాన్ని నింపిన, భరోసా చెప్పిన చెరుకు రైతు గుర్తు ఈరోజు మళ్లీ జహీరాబాద్ మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు ధైర్యాన్ని ఇవ్వడానికి , రైతులకు భరోసా ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి, హక్కుల కోసం పోరాడుతున్న వ్యక్తులకు వారి కలలను సాకారం చేయడానికి జహీరాబాద్ ,మెదక్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా చెరుకు రైతు గుర్తుతో బరిలో ఉన్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పటిష్టమైన నిర్ణయాలతో జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం చేస్తానని తెలియజేశారు. ఈ యొక్క సమావేశంలో శ్రీ నూతన గౌడ సంఘం యూత్ ప్రెసిడెంట్ ఎర్ర విగ్నేశ్వర్ గౌడ్, ప్రముఖ నాయకుడు లక్ష్మణ్, బీసీ సంఘం నాయకులు గోపాల్ నేత, ప్రశాంత్,కోవూరి శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ మజార్ మరియు యువ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశంలో విక్రయిస్తున్న ఆహార పదార్థాల్లో సగటున 25శాతం వరకు కల్తీ

హైదరాబాద్, ఏప్రిల్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); దేశంలో విక్రయిస్తున్న ఆహార పదార్థాల్లో సగటున 25శాతం వరకు కల్తీ జరుగుతున్నట్టు గుర్తించామని భారత ఆహార భద్రత, ప్రమాణాల అథారిటీ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) వెల్లడించింది. పాలు, వంట నూనెలు, మసాలాలు, టీ పొడి, పప్పులు, ఫోర్టిఫైడ్ రైస్ తదితర పదార్థాలకు సంబంధించి గత నాలుగేండ్లలో సేకరించి విశ్లేషించిన వివిధ ఆహార పదార్థాల నాణ్యతా ఫలితాలను ఎఫ్ఎస్ఎస్ఏఐ విడుదల చేసింది.

# పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'భూమిని ప్రకృతి పై వ్యాసరచన పోటీలు

హైదరాబాద్ ఏప్రిల్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఏప్రిల్ 22 ధరిత్రి దినోత్సవం, జూన్ -5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 16 సంవత్సరాల లోపు విద్యార్థులకు 'భూమిని - ప్రకృతిని ఎలా సంరక్షించుకోవాలి ' అన్న అంశంపై వరల్డ్ వైడ్ ఆన్లైన్ చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, గౌరవాధ్యక్షులు లక్ష్మీనారాయణలు తెలిపారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ. ...0 నుంచి 5వ తరగతి, 6నుంచి 10వ తరగతి వరకు జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు ఇంటివద్దే తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల సహకారంతో పోటీలో పాల్గొనవచ్చు. పూర్తిచేసిన చిత్రాలు, వ్యాసాలు మే 25 లోపు ఈమెయిల్, వాట్సాప్ ద్వారా పంపాలి. చిత్రం (పెయింటింగ్) అయితే ఒక పేజీ లో, వ్యాసం అయితే రెండు పేజీల కు మించకూడదు. ప్రపంచ వ్యాప్తంగా ఎవరైనా పోటీలో పాల్గొనొచ్చు. ఒక్కో విభాగంలో 1బబి, 2నిట, 3తీట ప్రధాన బహుమతులతో పాటు అదనంగా మరో 10 మందికి కన్సొలేషన్ బహుమతులను అందించనున్నాము. విజేతలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ -5) సందర్భంగా బహుమతుల ప్రదాన వేడుక "గ్రీన్అవార్డ్స్-2 " కార్యక్రమం హైదరాబాద్ లో జరుగుతుంది. దాంతోపాటు పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఆన్లైన్ లో అందించడం జరుగుతుందన్నారు. వ్యక్తుల్లో, వ్యవస్థలో పర్యావరణ ఆలోచన -అవగాహన పెరగాలనేదే ఈ పోటీ ముఖ్య ఉద్దేశ్యం. అవగాహన లోపంతో ఇవాళ అనేక ప్రకృతి విపత్తులు, పర్యావరణ -వాతావరణ సమస్యలు మానవ సమాజం ఎదుర్కొంటోంది. ఆ సమస్యలు ఆగాలంటే ముందు ప్రకృతి పట్ల కొనసాగుతున్న మానవ ఉదాసీనత ఆగాలి. అది జరగాలి అంటే ప్రతి ఇంట్లో పర్యావరణంపై చర్చ జరగాలి. అందుకు రేపటి తరం ప్రతినిధులు అయిన విద్యార్థుల్లో ఆలోచన రగిలించాలి. ఆ ప్రయత్నమే ఈ కాంటెస్ట్ ఉద్దేశ్యమన్నారు. ఈ కాంటెస్టులో పాల్గొనేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 10 వ తరగతి (16 ఎవజీటీబ) లోపు విద్యార్థులు అర్హులు. మే 25 వరకు పోటీదారులు పూర్తిచేసిన ప్రతులు పంపాలి. మే 31 లోపు విజేతల ప్రకటన ఉంటుంది. విద్యార్థి ఒకటికి మించి అయినా పంపవచ్చు. ప్రతి అప్లికేషన్ దారు రిజిస్ట్రేషన్ ఫేజు 100/- జూప్త్రనీనివజూజీఎ లేదా phonepay లేదా Environment Protection Development Council, (Indian Bank - Miyapur Branch.A/C NO : 7587263110.IFScode: IDIB000M241) కు పంపించాల్సి ఉంటుంది.

# అంతర్జాతీయ విద్యార్థుల ఆఫ్ క్యాంపస్ పని గంటలపై కెనడా ప్రభుత్వం కొత్తచట్టం

**-అంతర్జాతీయ విద్యార్థుల అడ్మిషన్ల పెంపునకు కత్తెర**

అట్టావా(కెనడా) ఏప్రిల్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): కెనడాలో చదువుకుంటున్న భారత్‌తోసహా ఇతర అంతర్జాతీయ విద్యార్థుల ఆఫ్ క్యాంపస్ పని గంటలపై కెనడా ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. వచ్చే సెప్టెంబర్ నుంచి అంతర్జాతీయ విద్యార్థులు వారానికి 24 గంటల వరకు మాత్రమే ఆఫ్ క్యాంపస్ పని చేయవచ్చు. ఈ చట్టం మంళవారం నుంచి అమలులోకి వచ్చింది. అంతర్జాతీయ విద్యార్థులు వారానికి 20 గంటలకు పైగా పనిచేసేందుకు అనుమతిస్తూ తీసుకువచ్చిన తాత్కాలిక విధానం ఏప్రిల్ 30(మంగళవారం)తో ముగిసిపోతున్నట్లు ఇమిగ్రేషన్, శరణార్థులు, పౌరసత్వ శాఖ మంత్రి మార్క్ మిల్లర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త చట్టం ప్రకారం సెప్టెంబర్ నుంచి అంతర్జాతీయ విద్యార్థులు వారానికి 24 గంటల వరకు మాత్రమే ఆఫ్ క్యాంపస్ పని చేసుకోవ్చని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా అంతర్జాతీయ విద్యార్థుల అడ్మిషన్ల పెంపునకు కత్తెర వేస్తూ కెనడా ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకువచ్చింది.

కొవిడ్ 19 కాలంలో దేశంలో కార్మికుల కొరతను దృష్టిలో ఉంచుకుని అంతర్జాతీయ విద్యార్థుల కోసం పని గంటలపై ఉన్న 20 గంటల ఆంక్షను లిబరల్ పార్టీ నేతృత్వంలోని ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రభుత్వం తాత్కాలికంగా రద్దు చేసింది. భారతీయ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి అత్యధికంగా వెళుతున్న దేశాలలో కెనడా ప్రథమ స్థానంలో ఉంది. కెనడియన్ బ్యూరో ఫర్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్(సిబిఐఇ) విడుదల చేసిన 2022 నివేదిక ప్రకారం కెనడాలోని కళాభాలలు, యూనివర్సిటీలలో మొత్తం 3,19, 130 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. అంతర్జాతీయ విద్యార్థులలో భారతీయ విద్యార్థులే అత్యధికంగా కెనడాలో చదువుకుంటున్నారు. కెనడాకు వచ్చే విద్యార్థులు చదువుపైనే ధ్యాస పెట్టాలని మిల్లర్ తెలిపారు.

వారానికి 24 గంటల వరకు మాత్రమే పనిచేసే అవకాశం కల్పించడం వల్ల విద్యార్థులు ప్రధానంగా తమ దృష్టిని చదువుపైనే ఉంచుతారని, అవసరమైతేనే పనిచేస్తారని ఆయన తెలిపారు. ఆఫ్ క్యాంపస్ పని వల్ల అంతర్జాతీయ విద్యార్థులకు ఉద్యోగ అనుభవం రావడంతోపాటు చేతి ఖర్చులకు కొత్త డబ్బు లభిస్తుంది. కెనడాకు వచ్చే అంతర్జాతీయ విద్యార్థులు ఇక్కడి జీవితానికి సిద్ధపడాలని, తమ చదువులో విజయం సాధించేందుకు ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందని మిల్లర్ పేర్కొన్నారు. అయితే చదువు నిమిత్తం కెనడాకు వచ్చే విద్యార్థుల ప్రధాన లక్ష్యం చదువే కావాలి తప్ప సంపాదన కారాదని ఆయన అన్నారు. విద్యార్థుల చదువుకు సంబంధించి తమ సహకారం కొనసాగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

కాగా..అమెరికా, కెనడాలో వారానికి 28 గంటలకు పైగా పనిచేస్తున్న అంతర్జాతీయ విద్యార్థులు చదువులో వెనుకబడి పోతున్నట్లు తాజా సర్వేలో తేలిందని, వారానికి 24 గంటలకు పైగా పనిచేసే విద్యార్థులు చదువును వదిలేసే అవకాశం అధికంగా ఉందని మిల్లర్ తన ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ విద్యార్థులను తమ దేశానికి ఆహ్వానిస్తున్న ప్రతి దేశం విద్యార్థుల పని గంటలను పరిమితి విధిస్తోంది. ఆస్ట్రేలియేలో ఇటీవల మార్చిన విధానం ప్రకారం అందర్జాతీయ విద్యార్థులు రెండు వారాలకు 48 గంటలు మాత్రమే పనిచేయవచ్చు. అలాగే అమెరికాలో విద్యార్థులు ఆఫ్ క్యాంపస్ పనిచేయాలంటే అదనపూ అర్హతలు కూడా ఉండాలి.

## టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా దయాకర్ గౌడ్.. నియామక ఉత్తర్వులు జారీ

నిజామాబాద్, ఏప్రిల్ 30: తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా నిజామాబాద్ జిల్లాకు చెందిన దయాకర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ ఇవ్వాల (మంగళవారం) నియామక ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 11 మంది వైస్ చైర్మన్లను, 9 మంది కన్వీనర్లను నియ మించగా.. నిజామాబాద్ జిల్లాకు చెందిన దయాకర్ గౌడ్ వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. 22 ఏళ్లుగా జిల్లాలో ఆయన న్యాయవాదిగా సేవలందిస్తున్నారు. న్యాయవాదిగా పనిచేస్తూనే దయాకర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో 20 ఏళ్లుగా పనిచేస్తున్నారు. తన నియామకానికి కృషి చేసిన పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# జహీరాబాద్ పార్లమెంట్ బరిలో 19 మంది అభ్యర్థులు.

**-నామినేషన్ ఉపసంహరించుకున్న 7 మంది అభ్యర్థులు.**

**- పురుషులు 8,01,563, మహిళలు 8,39,133, ఇతరులు 59 మంది ఓటర్లు.**

**- మే 13న పోలింగ్, జూన్ 4న ఫలితాల వెల్లడి.**

**- జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ క్రాంతి వల్లూరు.**




సంగారెడ్డి ఏప్రిల్ 30(నేటి నిజం ప్రతినిది) జహీరాబాద్ పార్లమెంట్ బరిలో 19 మంది అభ్యర్థులు నిలిచారు. ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల పర్వం ఈ నెల 25వ తేదీతో ముగిసింది. మొత్తం జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి 40 మంది అభ్యర్థులు 68 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 26వ తేదీన నామినేషన్ల పరిశీలనలో 18 నామినేషన్లు తిరస్కరణకు గురి అయ్యాయి. దీంతో ఎన్నికల బరిలో మొత్తం 26 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. అయితే ఈ నెల 29వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు కాగా 7 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు మిగిలారు... జాతీయ పార్టీల అభ్యర్థులు ముగ్గురు ఉండగా 6 మంది వివిధ రిజిస్టర్డు పార్టీ నాయకులు 10 మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీలో నిలిచారు.

### జహీరాబాద్ బరిలో నిలిచింది వీరే..


బీఆర్ఎస్ పార్టీ నుంచి గాలి అనిల్ కుమార్, బీజేపీ పార్టీ నుంచి బీబీ పాటిల్, కాంగ్రెస్ పార్టీ నుంచి సురేష్ కుమార్ షెట్కార్, తెలంగాణ ప్రజా శక్తి పార్టీ నుంచి కొత్త బలిజ బస్వరాజ్, ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ నుంచి గుర్రపు మశ్చేందర్, అలియన్స్ ఆఫ్ డెమెక్రటిక్ రిపామ్స్ పార్టీ నుంచి చావగని మని, ధర్మ సమాజ్ పార్టీ నుంచి టీడీఎస్ మని, ఫిరామిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి మాలెపు మోహన్ రెడ్డి, ఇండియా ప్రజాబందు పార్టీ నుంచి రోమాల బాబు దుర్గయ్యలు పోటీలో ఉన్నారు. వారితో పాటుగా స్వతంత్ర అభ్యర్థులుగా తలారి అశోక్, కమ్మరి నందీశ్వర్, జదావత్ జైపాల్ నాయక్, మహ్మద్ సద్దాం, మఠం మహదేవ్ స్వామి, బి.మారుతిరావు, ఎం.డి.యాకబ్ షరీఫ్, సజ్జాపూర్ రమేష్, ఎస్.రాజు, కొవ్వూరి సత్యనారాయణ గౌడ్ లు బరిలో నిలిచారు.

### జహీరాబాద్ పార్లమెంట్ కు 16,40,755 మంది ఓటర్లు..


జహీరాబాద్ పార్లమెంట్ ఏడు సెగ్మెంట్లలో ఈనెల 23వ తేదీ నాటికి 16, 40, 755 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 8,01,563 మంది, మహిళలు 8,39,133 మంది, ఇతరులు 59 మంది ఓటర్లు ఉన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో 2,02,769 మంది ఓటర్లు ఉండగా పురుషులు 99,474 మంది, మహిళలు 1,03,286 మంది, ఇతరులు 9 మంది ఉన్నారు. భాన్స్ వాడ నియోజకవర్గంలో 1,96,691 మంది ఓటర్లు ఉండగా అందులో 93,688 మంది పురుషులు, 1,02,990 మంది మహిళలు, 13 మంది ఇతరులు ఉన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 2,23,009 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,06,876 మంది, మహిళలు 1,16,131 మంది, ఇతరులు 2 ఉన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో 2,54,626 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,22,306 మంది, మహిళలు 1,32,301 మంది, ఇతరులు 19 మంది ఉన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 2,37,241 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,18,859 మంది, మహిళలు 1, 18, 373 మంది. ఇతరులు 9 మంది ఉన్నారు. అందోల్ నియోజకవర్గంలో 2,05,857 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,22,666 మంది, మహిళలు 1,28,186 మంది, ఇతరులు 5 మంది ఉన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో 2,75,562 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,37,694 మంది, మహిళలు 1,37,866 మంది, ఇతరులు 2 ఉన్నారు.

### మే 13వ తేదీన పోలింగ్..జూన్ 4న ఫలితాలు..

పార్లమెంట్ ఎన్నికలకు మే 13వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. 13వ తేదీన ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి ఉదయం 7.00 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవుతుంది. సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. అదే విధంగా ఓటర్లు ఏమైనా సమస్యలు పరిష్కారం కోసం, పిర్యాదులకు సీ-విజిల్ యాప్ తీసుకువచ్చారు. వాటితో పాటుగా కలెక్టరేట్ లో 1950 ఓటర్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు. దానితో పాటుగా ఓటర్లను ప్రలోభపెడితే కూడా ఫిర్యాదులు చేయవచ్చు. అంతే కాకుండా సువిధ యాప్ ను ఎన్నికల కమిషన్ తీసుకువచ్చింది. దీంతో పాటుగా దివ్యాంగులు, ముసలివాళ్ల కోసం సాక్ష్యం యాప్ తీసుకువచ్చారు. ఈ యాప్ ద్వారా వీల్ చైర్ కావాలన్నా, సహాయకులు కావాలన్నా ఉపయోగించుకోవచ్చు. అదే విధంగా ఇంటి వద్ద నుంచి ఓటు వేసే సౌకర్యాన్ని కూడా వీరికి కల్పించారు.


ఆహ్వానం
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం - భాషా సాంస్కృతిక శాఖ
సౌజన్యంతో
జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్
హంస పురస్కార గ్రహీత, నృత్య గురువు డా॥ మద్దాళి ఉషాగాయత్రి
కేంద్ర సంగీత నాటక అకాడమి పురస్కారం స్వీకరించిన సందర్భంగా
ఆత్మీయ సత్కారం



కిన్నెర కార్యదర్శి శ్రీ మద్దాళి రఘురామ్ రచించిన
తెలుగు ప్రముఖుల అభిమానిగా... (కవితా సంపుటి)
గ్రంథావిష్కరణ

16-05-2024 గురువారం
సాయంత్రం 6 గం॥లకు
రవీంద్రభారతి సమావేశ మందిరం
(మొదటి అంతస్తు), హైదరాబాద్.

ముఖ్యఅతిథి
డా॥ కె.వి. రమణ, ఐ.ఎ.ఎస్. (రి)
పూర్వ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

అధ్యక్షులు
ఆచార్య ఎన్. గోపి, పూర్వ ఉపకులపతి
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

విశిష్ట అతిథి
డా॥ వోలేటి పార్వతీశం
ప్రముఖ సాహితీవేత్త

గౌరవ అతిథి
శ్రీమతి శైలజామిత్ర
ప్రముఖ రచయిత్రి

కృతి స్వీకర్త
శ్రీ టి.బి.వి. అయ్యవారు
పూర్వ ప్రిన్సిపాల్, చైతన్య జూనియర్ కాలేజి
హైదరాబాద్

తొలిప్రతి స్వీకర్త
శ్రీ బి.వి.ఎస్.ఎస్. ప్రకాశరావు
పూర్వ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్

నంది అవార్డు గ్రహీత
శ్రీమతి డి. సురేఖామూర్తి గారిచే
లలిత సంగీత విభావరి

గుండిబండి వెంకటరెడ్డి, ఛైర్మన్
సెల్: 9849882783

వి.వి. రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి
సెల్: 9866332738

# ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారమిచ్చిన వినోద్ కుమార్

-పొన్నం ప్రభాకర్ కు ఆవేశం ఎక్కువ, ఆలోచన తక్కువ

-బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్ రెడ్డి, అధికార ప్రతినిధి రాణి రుద్రమ



కరీంనగర్, ఏప్రిల్ 30: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ఎన్నికల సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చారని, తనది కాని భూమిని కూడా తనదిగా అఫిడవిట్ లో పేర్కొన్నారనీ, ఆస్తుల వివరాలు కూడా పూర్తిగా పేర్కొనలేదనీ వినోద్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నామని కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు కరీంనగర్ పార్లమెంటు తిరుగులేని శక్తిగా ఉందన్నారు . అనునిత్యం పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న చేరికలు, పార్టీ విస్తృత ప్రచారాలతో బిజెపి ముందుందని, దీంతో అభ్యర్థి గ్రాఫ్ కూడా అనూహ్యంగా పెరిగిందన్నారు . కాంగ్రెస్ , బిఆర్ఎస్ అభ్యర్థులు అన్నింట వెనుకబడి ఉన్నారన్నారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆవేశం ఎక్కువ,ఆలోచనతక్కువైందన్నారు. 6 గ్యారంటీలుఅమలుచేయకపోయినా చేసినట్లుగా పచ్చి అబద్దాలాడుతున్నారన్నారు. పొన్నంకు లొల్లి చేయడం తప్ప సబ్జెక్టుపై అవగాహనే ఉండటం లేదన్నారు.

అబద్దాలు, గారడీ మాటలతో ప్రజలనుమోసంచేయాలనుకుంటున్నారనీ, కాంగ్రెస్కు దమ్ముంటే6 గ్యారంటీల అమలుపై బహిరంగ చర్చకు రావాలనీ సవాల్ చేశారు. అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్ నేతలే.,అంబేద్కర్ సాక్షిగా 6 గ్యారంటీలపై అబద్ధాలు ఆడుతున్నారని,రిజర్వేషన్లు రద్దు పేరుతో అబద్దాలాడుతూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారనీ వారు మండిపడ్డారు. పవిత్రమైన అయోధ్య అక్షింతలు, దేవుడి తీర్థ ప్రసాదాలను సైతం కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చులకన చేయడం సిగ్గు చేటన్నారు. శ్రీరాముడు పేరు వింటేనే కాంగ్రెస్, బీఆర్ఎస్నేతలుభయపడుతున్నారన్నారు. ధర్మ రక్షణ కోసం పోరాడుతున్న బండి సంజయ్ ను విమర్శించే నైతిక అర్హత కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు లేదన్నారు. ముఖ్యంగా రూ. 500 గ్యాస్ సబ్సిడీ రాకపోతే ఎమ్మార్వో ఆఫీస్ కు పోయి ఫిర్యాదు చేయాలని ఎన్నికల సమయంలో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గండ్ర నలిని, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ మేయర్ డి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లాడి ప్రాణాల మీదకు తెచ్చిన ఓ ఆర్ఎంపీ నిర్వాకం..

-సున్తీ కోసం వెళితే.. ఏకంగా పురుషాంగానే కోసేశాడు

ఖమ్మం, ఏప్రిల్ 30 (ఎక్స్ ప్రెస్ న్యూ స్): ఖమ్మం జిల్లా కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. ఓ ఆర్ఎంపీ నిర్వాకం.. పిల్లాడి ప్రాణాల మీదకు తెచ్చింది. సున్తీ కోసం వెళితే.. ఏకంగా పురుషాంగానే కోసేశాడు సదరు స్పెషలిస్ట్ ఆర్ఎంపీ. ఈయనగారి నిర్వాకానికి ఇప్పుడు బాలుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం నగరంలోని ఆర్డీవో కార్యాలయానికి దగ్గర్లో హమీద్ క్లినిక్ ఉంది. ఈ క్లినిక్కి సున్తీ కోసం ఓ వ్యక్తి తన కొడుకుని తీసుకు వచ్చాడు. అయితే, సున్తీ చేయబోతూ మర్మంగాన్ని కోసేశాడు ఆర్ఎంపీ. దీంతో మర్మాంగం తెగిపోవడంతో విపరీతమైన రక్తస్రావమై.. బాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బాలుడి పరిస్థితి మరింత విషమించడంతో వెంటనే హైదరాబాద్ నిమ్స్కి తరలించారు బాధిత కుటుంబ సభ్యులు. కాగా, ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ కాదు స్కాంగ్రెస్.. ఆ పార్టీ అవినీతి దేశమంతా తెలుసు : కేసీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 30:కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు జాతీయ వార్తా సంస్థ ఏఎన్ఐ మంగళవారం మాట్లాడారు. బస్‌యాత్రలో యాత్రలో భాగంగా కొత్తగూడెంకు బయలుదేరిన సమయంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇంత వరకు అమలు చేయలేదన్నారు. రైతుబంధుపై కాంగ్రెస్ సర్కారు మాట తప్పిందని విమర్శించారు. ఇంత వరకు రైతుబంధు ఇవ్వలేదని.. కాంగ్రెస్ సర్కారుపై అన్నదాతలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు.

బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలపై తమ పోరాటం కొనసాగుతుందన్నారు. దేశంలో రైతులు కష్టాల్లో ఉన్నారన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి దేశం మొత్తం తెలుసని.. కాంగ్రెస్ కాదు.. స్కాంగ్రెస్ పార్టీ అంటూ విమర్శించారు. దేశంలో ప్రాంతీయ పార్టీల బలం పెరుగుతుందన్నారు. కేంద్ర సర్కారు ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలదే ముఖ్యపాత్ర అని స్పష్టం చేశారు. ఇండియా కూటమి ఎక్కడుందని ప్రశ్నించారు. ఎన్డీయేకు 200కి మించి సీట్లు రావని.. కేంద్ర విచారణ సంస్థలు బీజేపీ జేబు సంస్థలుగా మారిపోయాయని విమర్శించారు. మోదీ హయంలో సంపద విదేశాలకు తరలిపోతుందని చెప్పారు.

రాజకీయ లాభం కోసమే లిక్కర్ స్కాం పేరుతో పార్టీలను వేధిస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ మోదీ కల్పితమని.. దేశంలోని న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని తెలిపారు. రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో ఎవరికీ స్పష్టమైన మెజారిటీ రాదదని.. రాజ్యాంగాన్ని మార్చడంలో తప్పులేదని బీజేపీ నేతలు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ తప్పుడు హామీలతో ప్రజలు మోసపోయారని.. 12 స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల టీమ్ అన్నారు.

# వారి కుయుక్తుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం: రాహుల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:రాజ్యాంగ మార్పులు, రిజర్వేషన్ల వ్యవహారంలో కాషాయ పార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ ముఖ్య నేత, ఎంపీ రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భిండ్‌లో జరిగిన ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు. తాము ఎన్నికల్లో విజయం సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, దాన్ని రద్దు చేస్తామని బీజేపీ నేత, కేంద్ర మంత్రి అమిత్ షా సహా బీజేపీ అగ్రనేతలు స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. రాజ్యాంగం దేశంలోని పేద ప్రజల ఆత్మని రాహుల్ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని ఏ ఒక్కరూ తాకలేరని, ఈ ప్రపంచంలో ఏ శక్తీ దాన్ని మార్చలేదని కానీ బీజేపీ నేతలు మాత్రం కలలు కంటున్నారని రాహుల్ వ్యాఖ్యానించారు. బాబా సాహెబ్‌తో పాటు బ్రిటిషర్లతో పోరాడిన వ్యక్తులు ప్రజల గొంతుకగా రాజ్యాంగాన్ని తయారు చేశారని గుర్తుచేశారు. రాజ్యాంగాన్ని చెరిపేయడాన్ని రైతులు, కార్మికులు సహించరని దాన్ని తాము కాపాడితీరుతామని స్పష్టం చేశారు. కాగా, మోదీ ప్రభుత్వం మూడోసారి అధికార పగ్గాలు చేపడితే బీజేపీ దేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ సహా విపక్షాలు కాషాయ పార్టీపై ఆరోపణలు చేస్తున్నాయి.

.అయితే రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే లేదని ప్రధాని మోదీ సహా బీజేపీ అగ్రనేతలు పదేపదే చెబుతున్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని రిజర్వేషన్లను రద్దు చేయాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కోరుకున్నా అది సాధ్యం కాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# 6 గ్యారంటీలపై కాంగ్రెస్ బండారాన్ని ప్రజలు గమనించారు

-దొంగ వీడియోలతో బీజేపీ ప్రతిష్ట దెబ్బతీసే కుట్ర

-ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్ నీచానికి దిగజారుతోంది

-రైతులు, నిరుద్యోగులు, ప్రజలు అల్లాడుతుంటే స్పందించని వినోద్ కుమార్

-పొన్నం వ్యవహార శైలిని చూసి కాంగ్రెస్ నేతలే బెంబేలెత్తుతున్నారు

-మే 8న జరిగే మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

-బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 30: (నేటినిజం ప్రతినిధి): వేములవాడలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ మే 8న వేములవాడకు ప్రధాన మోడీ రాక సందర్భంగా మోడీ బహిరంగ సభను సభ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ

6 గ్యారంటీలపై కాంగ్రెస్ బండారాన్ని ప్రజలు గమనించారని, ప్రజలు ఎన్నికల్లో ఆ పార్టీ నేతలను నిలదీస్తున్నారని అన్నారు. అందుకే 6 గ్యారంటీలపై అడిగితే మాట్లాడలేనని సీఎం చెబుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చున్నారు.

దొంగ వీడియోలతో బీజేపీ ప్రతిష్ట దెబ్బతీసే కుట్ర చేస్తుందని, ఓడిపోతామనే భయంతో కాంగ్రెస్ నీచానికి దిగజారుతోందన్నారు. కరీంనగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తెలియని పరిస్థితి ఉందని అన్నారు. రైతులు, నిరుద్యోగులు సహా ప్రజలు అల్లాడుతుంటే కనీసం స్పందించని నేత వినోద్ కుమార్ అని విమర్శించారు.

నాపై పోటీ చేస్తే డిపాజిట్లు కూడా రాని పొన్నం ప్రభాకర్ తనపై అవాకులు పేలుతుండటం సిగ్గు చేటు అన్నారు.

పొన్నం వ్యవహార శైలిని చూసి కాంగ్రెస్ నేతలే బెంబేలెత్తుతున్నారన్నారు.


సమాజంలో అనేక బాధలు ఎదుర్కొంటున్నది మాదిగలే అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది మాదిగలు బలిదానమయ్యారన్నారు. మాదిగ సమాజంపై అవాకులు పేలుతున్న మానకొండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీలను కించపరుస్తున్న నేతలను ఎక్కడికక్కడ అడ్డుకోవాలన్నారు. పేదలపైన, దళిత, గిరిజన, బీసీ, అగ్రవర్ణాల పేదల గురించి అవాకులు పేలితే సహించేది లేదన్నారు. ఈ నెల 8న వేములవాడ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకు వస్తున్నారన్నారు.

మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేష్, బిజెపి సీనియర్ నాయకులు చెన్నమనేని వికాస్ రావు,, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు పోస్ట్ లు పెట్టిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పై చర్యలు తీసుకోండి

-ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాధు




కరీంనగర్, ఏప్రిల్ 30: (నేటినిజం ప్రతినిధి) సామాజిక మాధ్యమాల్లో అసత్యాల ప్రచార సూత్రధారి రాహుల్ గాంధీ అని కుట్ర దారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కొట్టె మురళీకృష్ణ ఆరోపించారు. క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ పోరాడలేకే అక్రమ పద్ధతులను అవలంబిస్తుందని ఆరోపించారు. ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలు మూకుమ్మడిగా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని దీన్ని ప్రజలంతా గమనించాలని మురళీకృష్ణ కోరారు. రిజర్వేషన్ ల అంశంపై బిజెపి జతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ మాట్లాడిన విషయాన్ని తప్పుడుగాప్రచారం చేస్తూ, మార్ఫింగ్ వీడియో, అడియోలను ఫేస్బుక్ లో పోస్ట్ చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల ని బిజెపి సీనియర్ నాయకులు కొట్టె మురళి కృష్ణ మంగళ వారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాధు చేశారు.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నీ విమర్శించినట్టు, రిజర్వేషన్ల అంశంపై తప్పుగా మాట్లాడినట్టు ఫేక్ ఆడియో , వీడియో, కాల్ రికార్డు లను క్రియేట్ చేసి సామాజిక మాధ్యమాల్లో సర్కులేట్ చేస్తున్నారనీ, దీనివల్ల బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పరువు ప్రతిష్టకు, పార్టీకి తీవ్ర నష్టం కలిగించేలా ఉన్నాయని , ప్రధానంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రజలను ఓటర్లను ప్రభావితం చేసేలా తన సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ప్రజల మధ్య కుల , మత వ్యవస్థ ల ను తీసుకువచ్చి బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అనలేని విషయాలను తప్పుడు పద్ధతిలో చూపించడానికి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావు సామాజిక మాధ్యమాన్ని ఎంచుకొని బండి సంజయ్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఫేక్ ఆడియో వీడియో కాల్ రికార్డుల వల్ల బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్, పార్టీకి నష్టం చేకూర్చాలని చూస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు పై ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన తీసుకోవాలని కొట్టె మురళి కృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

-బీఆర్ఎస్ నేత చెల్మెడ నరసింహారావు

-మేడిపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 30: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మేడిపల్లి మండలంలోని కట్లకుంట, తొంబరావుపేట, గుండ్లపల్లి, పొరుమల్ల గ్రామాలలో మంగళవారం వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పార్లమెంటు అభ్యర్థి వినోద్ కుమార్ మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందంర్భంగా కట్లకుంట, తొంబరావుపేట గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలతో కాసేపు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరిట ప్రజలను మోసం చేసిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలంటే మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం పోరుమల్ల గ్రామంలోని రేణుకా మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, రత్నాకర్ రావు, గంగారెడ్డి, తిరుపతి, ఎంపీటీసీ రాజేశ్వర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు భూమయ్య, నాయకులు అంగడి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీ సర్కారు కాదు.. గారడీ సర్కారు : బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్

కరీంనగర్, ఏప్రిల్ 30: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఉత్తమాటలు, ఉద్దెరహామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. జిల్లాలోని జమ్మికుంట మండలం వావిలాలలో నిర్వహించిన ఎన్నికల రోడ్ షో లో ఆయన మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్యారెంటీ సర్కార్ కాదని, గారడీ సర్కారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉండేట్టు లేదని అన్నారు.

నూటయాభై రోజుల్లోనే కాంగ్రెస్ పై ప్రజల్లో వ్యతిరేకత మొదలయిందని అన్నారు. ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఐదేళ్లలో కరీంనగర్‌కు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ తో పాటు ట్రిపుల్ ఐటీ , నవోదయ పాఠశాలలు తెచ్చి విద్యాహబ్ గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

2014 నుంచి 2019వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్‌కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకువచ్చానని వెల్లడించారు. కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్ తీసుకువచ్చానని, మానేరు నదిపై తీగల వంతెన నిర్మాణం, మానేరు రివర్ ఫ్రంట్, ఐటీ టవర్, శాతవాహన యూనివర్సిటీ దగ్గర నైట్ లైట్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదని విమర్శించారు. ఒక్క గుడి తేలేదు. ఒక్క బడి తేలేదని ఆరోపించారు.

# పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన కిడ్స్ కాన్వెంట్ విద్యార్థులు




రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 30: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తమ సత్తా చాటారు. నలుగురు విద్యార్థులు రేగుల దిక్షిత,శనిగరపు స్పందన,పిట్టల అక్షయ,రాచకొండ చంద్రికలు 9.5 జిపిఏలు సాధించారు.

నలుగురు విద్యార్థులు చల్ల మణిశ్వరి రెడ్డి, నామాల శివ ప్రసాద్, బొంగని ప్రణయ్ గౌడ్, నిమ్మ గడ్డ కావ్యశ్రీలు 9.3 జిపిఏలు జిపిఏలు సాధించారు. మ్యాడారం నందిశ్వర్ 9.0 జిపిఏ ఒక్కరు సాధించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా తెలిపారు. పదవ తరగతి లో తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.